Sweken IT Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి: 35 సంచిక : 138 విశాఖపట్నం, 11 మార్చి 2025 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏపీలో పట్టుకు

# బీజేపీ బిగ్ స్కెచ్

### ఎమ్మెల్యేల సీట్ల కేటాయింపు నుంచి ఎమ్మెల్సీ సీటు వరకు కమలందే పైచేయి

### ఓటు బ్యాంకు పెంచుకునేందుకు పావులు కదుపుతున్న అగ్ర నేతలు



(డీఎన్ఆర్)
ఏపీలో ప్రాబల్యం పెంచుకోవడానికి కమలం పార్టీ కసరత్తు చేపడుతోంది. ఒక పక్క కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూనే మరో పక్క పార్టీ బలోపేతం చేసుకోవడానికి పావులు కదుపుతోంది.కూటమి ప్రభుత్వం ఏర్పడకముందు ఒక శాతం ఓటు బ్యాంకుకే పరిమితమైన బీజేపీ 2029 నాటి ఎన్నికల నాటికి రాష్ట్రంలో పెద్ద పార్టీగా అవతరించేందుకు సన్నాహాలు చేస్తోంది. స్టీల్‌ప్లాంట్‌కు నిధులు కేటాయింపు, అమరావతి నిర్మాణానికి సహకారం, రైల్వే జోన్, దేశంలో టెస్లా కార్ల ఉత్పత్తి తయారీలో గుజరాత్‌కు ఏపీకి అవకాశం దక్కడం తదితర అభివృద్ధి పనులకు చేయూతనిస్తూనే పార్టీ బలోపేతానికి చర్యలు చేపడుతోంది.

'కూటమి ప్రభుత్వంలో ఉన్నప్పటికీ..మనం మన పంథాను మరిచిపోకూడదు. పార్టీని బలంగా క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలి. దీనికి సన్నంద్ధం కండి. ప్రజలను కలవండి వారి సమస్యలు తెలుసుకోండి' అని తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇటీవల పార్టీ నాయకులకు తేల్చి చెప్పడం విదితమే. అంటే.. క్షేత్రస్థాయిలో పార్టీని డెవలప్ చేసేందుకు బీజేపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టేనని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కేంద్రంలోని మోదీ సర్కారు ఇస్తున్న సొమ్ములతోనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని బీజేపీ నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు.అంతేకాదు.. రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి ఇప్పించిన అప్పులు, పోలవరం ప్రాజెక్టుకు ఇస్తున్న సొమ్ములు, బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలను కూడా బీజేపీ నాయకులు ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు సొంతగా ఎదిగేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. అయితే.. ఇది సాధ్యమవుతుందా? కాదా? అనే విషయాలు పక్కన పెడితే.. మొత్తానికి ప్రయత్నం అయితే చేపడుతున్నారు. దీనివల్ల ఓటు బ్యాంకు పెరిగి.. తాము



సొంతగా ఎదిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నది వాస్తవం.

**ఎవరికి నష్టం?**

రాష్ట్రంలో బీజేపీకి సొంతగా ఉన్న ఓటు బ్యాంకు 1 శాతంలోపే ఉంటుంది. కొన్నాళ్ల కిందట చేపట్టిన..పార్టీ సభ్యత్వ నమోదు కూడా పెద్దగా పార్టీకి ఫలించలేదు. అనుకున్న రేంజ్‌లో సభ్యత్వాన్ని నమోదు చేయలేక పోయారు. అయినప్పటికీ.. ప్రజలకు చేరువ అయ్యేందుకు మోదీ ఇమేజ్‌తో పాటు.. కేంద్రం



ఇస్తున్న సాయాన్ని ప్రస్తావిస్తూ.. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రయత్నించడంతో వైసీపీ ఓటు బ్యాంకుకు ప్రధాన సమస్య ఎదురయ్యే అవకాశం ఉంటుందన్న చర్చ సాగుతోంది.

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో ఒకటి జనసేనకు పోగా, మిగతా 4 సీట్లలో పోటీచేసేందుకు టీడీపీ నిర్ణయించింది. బీజేపీ కేంద్ర అధిష్టానం ఆదేశాల మేరకు బీజేపీకి ఒక సీటు ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది.కమలం పార్టీ

(మిగతా 2లో)

## ప్రధానికి కృతజ్ఞతలు: సోము వీర్రాజు



అమరావతి(విశాఖ సమాచారమ్) : ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ప్రకటించింది. ఈ క్రమంలో ఆ పార్టీ సీనియర్ నేత సోము వీర్రాజు బీజేపీ ఎమ్మెల్సీ స్థానానికి అవకాశం దక్కించుకున్నారు. ఈ సంద ర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ.. ఏపీ శాసనమండలి ఎన్నికల కోసం నామినేషన్ వేసే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ కేంద్ర నాయకత్వం మార్గదర్శనంలో రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని అని సోము వీర్రాజు వెల్లడించారు.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్లు

**అమరావతి(విశాఖ సమాచారమ్)** : ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు నేడు చివరి రోజు కావడంతో కూటమికి చెందిన మిగిలి నలుగురు అభ్యర్థులు ఈ మధ్యాహ్నం నామినేషన్లు వేశారు. టీడీపీ అభ్యర్థులు బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు, బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, ఏపీలో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

## ఏపీ, తమిళనాడులో

# లాంచ్ ప్యాడ్ల నిర్మాణం

### వచ్చే రెండేళ్లలో అందుబాటులోకి.. ఇస్రో చైర్మన్ వి.నారాయణన్



**ఢిల్లీ:** వినూత్నమైన అంతరిక్ష ప్రయోగాల్లో దూసుకెళ్తున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తన శక్తి సామర్థ్యాలను మరింత పెంచుకునే ప్రయత్నాల్లో భాగంగా మరో రెండు నూతన లాంచ్‌ప్యాడ్లను సమకూర్చుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో, తమిళనాడులోని కులశేఖరప ట్నంలో వీటిని నిర్మిస్తున్నట్టు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ధ్రువీకరించారు. వీటిని రెండేళ్లలో అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిద్వారా అత్యాధునిక రాకెట్లను నింగిలోకి పంపనున్నారు. కొత్త లాంచ్‌పాడ్‌లతో ఇస్రో రాకెట్ ప్రయోగ సామర్థ్యం మరింత ఇనుమడించనుందని చైర్మన్ అన్నారు. చంద్రయాన్-4కు సంబంధించి ఆయన కీలక ప్రకటన చేశారు. 2028లో ప్రయోగం

(మిగతా 2లో)

## భారత్‌తో సంబంధాల పునరుద్ధరణ : కెనడా




**ఒట్టావా** : కెనడా అధికార లిబరల్ పార్టీ నూతన నేతగా ఎన్నికయిన మార్క్ కార్నీ భారత్-కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆవిధంగా కృషి చేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన

(మిగతా 2లో)

## పాత విధానంలోనే అమరావతిలో

# భూకేటాయింపులు

### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ

**అమరావతి (విశాఖ సమాచారమ్) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేసే భూకేటాయింపుల విషయంలో గతంలో ఉన్న విధానాన్నే కొనసాగించేందుకు మంత్రుల కమిటీ నిర్ణయించిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆయన నేతృత్వంలో మంత్రుల కమిటీ సోమవారం సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, కందుల దుర్గేశ్ సమావేశానికి హాజరయ్యారు. భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 'గతంలో 131 మందికి భూములు కేటాయించాం. వాటిలో 31 సంస్థలకు చేసిన కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాం. రెండు సంస్థలకు గతంలో కేటాయించిన



విధంగా కాకుండా వేరే చోట కేటాయింపులు చేయాలని నిర్ణయించాం. 16 సంస్థలకు స్థలంతోపాటు పరిధిని

(మిగతా 2లో)

# ఏప్రిల్ 11న ఒంటిమిట్ట రాములోరి కల్యాణం

### 5నుంచి 15 వరకు బ్రహ్మోత్సవాలు

### టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**ఒంటిమిట్ట (విశాఖసమాచారమ్):** ఏప్రిల్ 5 నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, అదే నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం ఉంటుందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కడప జిల్లాలోని ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో ఆయన పర్యటించారు. ఇక్కడి కోదండ రామాలయంలోని కల్యాణ వేదికను పరిశీలించారు.త్వరలో శ్రీరామనవమి వస్తున్న నేపథ్యంలో, కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష చేపట్టారు. ఒంటిమిట్ట రాముల వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు అందజేస్తారని వివరించారు. సీతారాముల కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ముత్యాల తలంబ్రాలు అందజేస్తామని బీఆర్ నాయుడు వెల్లడించారు. కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణానికి భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల తాకిడికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ మరియు పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం రోజున ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగ రాదని,

(మిగతా 2లో)



## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్

# బస్సులు ప్రారంభం

**అమరావతి (విశాఖ సమాచారవమ్) :** మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌ను మంత్రి లోకేష్ అభ్యర్థించడంతో ఆ ఫౌండేషన్ రూ.2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది.ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్‌కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్‌కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి




ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక చార్జీతో 150 కి.మీ. వరకు నడపగలదు. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ ,

(మిగతా 2లో)

# రష్యాలో బ్రిటన్ దౌత్యవేత్తలపై వేటు



మాస్కో : రష్యా-బ్రిటన్ మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తాజాగా గూఢచర్యం ఆరోపణలపై ఇద్దరు దౌత్యవేత్తలను తమ దేశం నుంచి బహిష్కరి స్తున్నట్లు మాస్కో ప్రకటించింది. వారు రెండు వారాల్లోగా తమ దేశం వదిలి వెళ్లిపోవాలని పేర్కొంది. ఓ పక్క అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసు కొనేందుకు చర్చలు మొదలుపెట్టిన రష్యా.. మరో వైపు ఐరోపాతో విభేదాలు తీవ్రం కావడం గమనార్హం. ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ అధికారులు మాత్రం ఈ ఇద్దరు దౌత్యవేత్తలు తప్పుడు సమాచారం ఇచ్చి రష్యాలోకి ప్రవేశించారని చెబుతున్నారు. వీరు గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. వారు రష్యా భద్రతకు ప్రమాదకరంగా పరిణమించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమ విదేశాంగశాఖ బ్రిటన్ దౌత్యకార్యాలయానికి సమన్లు పంపి నట్లు పేర్కొంది. మరోవైపు ఈ పరిణామాలపై తక్షణమే స్పందించేందుకు బ్రిటన్ దౌత్యకార్యాలయం నిరాకరించింది. గతంలో కూడా ఈ దేశ దౌత్యవేత్తలపై మాస్కో ఇటువంటి ఆరోపణలే చేసింది. నాడు వీటిని లండన్ ఖండించింది. అమెరికాతో చర్చలు మొదలుపెట్టిన తర్వాత రష్యా బహిష్కరించిన పశ్చిమ దేశాలకు చెందిన తొలి దౌత్యవేత్తలు వీరే. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధం మొదలు కాగానే చాలా పశ్చిమ దేశాల్లో మాస్కో దూతలు బహిష్కరణలకు గురయ్యారు. దీంతో ఆయా దేశాల్లో రష్యా దౌత్యకార్యాలయ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపింది.

# హెూలీ గేట్‌వే సేల్

## రూ.1,199కే విమాన ప్రయాణం!



ఢిల్లీ: ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తన వినియోగదారులకు హెూలీ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. 'హెూలీ గెట్‌వే సేల్' పేరుతో ఆకర్షణీయ ఆఫర్లను అందించింది. ఇది ప్రయాణికులు తక్కువ ధరలతే తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తుందని కంపెనీ తెలిపింది. ఇందులో భాగంగా మార్చి 10 నుంచి మార్చి 12, 2025 వరకు బుకింగ్స్ కోసం పరిమిత ఆఫర్‌ను అందిస్తుంది. ఈ సమయాల్లో విమాన టికెట్లు బుక్ చేసిన ప్యాసింజర్లు మార్చి 17 నుంచి సెప్టెంబర్ 21, 2025 వరకు ప్రయాణించేందుకు వీలు కల్పిస్తున్నట్లు పేర్కొంది.

**విమాన ఛార్జీలు ఇలా..**

ఈ హెూలీ గెట్‌వే సేల్‌లో భాగంగా ఇండిగో దేశీయ రూట్లలో రూ.1,199, అంతర్జాతీయ రూట్లలో రూ.4,199 నుంచి వన్ వే విమాన ఛార్జీలు అమలు చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. రానున్న వేసవిలో విహారయాత్రలు, సెలవులకు వెళ్లే వారికి ఈ ఆఫర్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పింది. విమాన ఛార్జీల్లో తగ్గుదలతోపాటు యాడ్-ఆన్ సర్వీసుల్లో డిస్కౌంట్లను కూడా అందిస్తున్నట్లు పేర్కొంది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలకు ప్రీపెయిడ్ అదనపు బ్యాగేజీపై 20 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నారు. స్టాండర్డ్ సీట్ సెలక్షన్‌లో 35 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నారు.

నిబంధనల ప్రకారం ముందు గా బుక్ చేసుకున్న వారికి భోజనం ఖర్చులో 10 శాతం తగ్గింపు ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది

# పశుపక్ష్యాదులకు తాగునీరు అందుబాటులో ఉంచండి



- వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చెయ్యాలి
- ఇంటి వద్దే కూరగాయలు సాగు చేసుకోవాలి

-జేవీ రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జీవో

విశాఖపట్నం (విశాఖ సమాచారమ్) : వేసవిలో పశు పక్ష్యాదుల దాహార్తి తీర్చేందుకు తాగునీరు అందుబాటులో ఉంచాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం కోరారు. సోమవారం ఉదయం మద్దిలపాలెంలోని శ్రీ భావన విద్యానికేతన్ లో విద్యార్థులు చేత ప్రిన్సిపాల్ నీలిమ నేతృత్వంలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో తినే దేశీయ పండ్ల గింజలు ఆరబెట్టాలని, వేసవికాలం తర్వాత వాటిని తమ సంస్థకు అందజేయాలని కోరారు. వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసి, ఇంటి వద్దే కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవాలన్నారు. జీవీఎంసీ ఎకో వైజాగ్‌ను జయప్రదం చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ నీలిమ మాట్లాడుతూ భూమి మీద జీవించే సమస్త జీవులకు మనం నీరు అందుబాటులో ఉంచాలని కోరారు. పశుపక్ష్యాదుల కోసం మంచి నీళ్లు అందించేందుకు మట్టి పాత్రలు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జీవో ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, సునీత, షమ, గ్రీన్ వాలంటీర్లు జె.రాజేశ్వరి, ఐ.కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# ఉపమాక వెంకన్నకు పట్టువస్త్రాలు

నక్కపల్లి (విశాఖ సమాచారమ్) : ఉపమాకలో వేంచేసిన వేంకటేశ్వర స్వామికి ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఆమె స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో మంత్రికి నాయకులు, దేవస్థాన అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాల్ని పండితులు అందజేశారు. అనంతరం భరత నాట్య కళాకారుల్ని మంత్రి అనిత ఘనంగా సత్కరించారు. హెూం మంత్రి ఆర్థిక సహాయంతో ఉపమాక ఆలయం వద్ద మజ్జిగ, క్యాలెండర్లు పంపిణీ చేశారు. హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని.. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించికుంటున్నారని, గత ప్రభుత్వంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వ హయాంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించానన్నారు. తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో ఉందని తెలిపారు. భక్తులకు మజ్జిగ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామని, ఎన్డీఏ కూటమికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్

హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది.

# సీనియర్లకు చంద్రబాబు ఝలక్!

విశాఖపట్నం (విశాఖ సమాచారమ్) : ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు చంద్రబాబు ఝలక్ ఇచ్చారు. యనమల రామకృష్ణుడి స్థానాన్ని ఆయనకివ్వకుండా పూర్తిగా పక్కనపెట్టేశారు. మరో సిట్టింగ్ ఎమ్మెల్సీ అశోక్ బాబుకు సైతం అవకాశం ఇవ్వలేదు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు క్రియాశీలకంగా పని చేసిన మరో సిట్టింగ్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుదీ అదే పరిస్థితి. టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి నిరాశే మిగిలింది. ఎస్వీఎస్ఎన్ వర్మ, దేవినేని ఉమా మహేశ్వరరావుకూ అవకాశం దక్కలేదు.

# అమ్మాయి పుడితే రూ.50,000వేలు..అబ్బాయైతే ఆవు

## మూడో సంతానంపై టీడీపీ ఎంపీ ఆఫర్

విజయనగరం (విశాఖ సమాచారమ్) : ఏపీలో మూడో బిడ్డకు జన్మనిచ్చే మహిళలకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆఫర్ ప్రకటించారు. మూడో సంతానంగా ఆడపిల్లకు జన్మనిస్తే రూ.50,000, మగబిడ్డకు జన్మనిస్తే ఆవును, దూడ ను బహుమానంగా ఇస్తానని ఓ కార్యక్రమంలో తెలిపారు. ఎక్కువ పిల్లల్ని కనాలని ప్రజలకు సీఎం చంద్రబాబు సూచిస్తున్న నేపథ్యంలో తాను ఈ ఆఫర్ను ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఈ ఆఫర్ తన పార్లమెంట్ నియోజకవర్గం విజయనగరం పరిధిలో మాత్రమే శాశ్వతంగా అమలుచేస్తానని ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు.

# పాత విధానంలోనే అమరావతిలో భూకేటాయింపులు

(మొదటి పేజీ తరువాయి)

మార్చాం' అని మంత్రి తెలిపారు. '2014-19లో రాజధాని నిర్మాణం కోసం రైతులు దాదాపు 34వేల ఎకరాలు ఇచ్చారు. రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచాం. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణాలు కూడా చేపట్టాం. సుమారు రూ.9వేల కోట్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతా మారిపోయింది. కక్ష సాధింపుతో మూడు ముక్కలాటలాడి రాజధాని నిర్మాణాన్ని పక్కన పడేశారు. ఏపీ రాజధాని అమరావతే అని ఎన్నికలకు ముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్పడంతో అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వంలో మేం దీనిపై దృష్టి సారించాం. దాదాపు 8 నెలలు కష్టపడి అనేక న్యాయపరమైన చిక్కులను పరిష్కరించాం. రూ.48 వేల కోట్లకు టెండర్లు పిలిచాం. వాటిని ఓపెన్ చేశాం. రెండు రోజుల్లో అగ్రిమెంట్ ప్రక్రియ కూడా పూర్తవుతుంది. ఆ వెంటనే ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయి' అని మంత్రి తెలిపారు.

**ఇన్ని రోజులు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారు: పయ్యావుల కేశవ్**

'అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు. మెజారిటీ నిధులను సీఆర్డీఏనే సమకూర్చుకునే విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తాత్కాలికంగా సపోర్ట్ ఇస్తున్నాం అంతే. అదికూడా బయట సంస్థల ద్వారా రుణాల రూపంలో నిధులను సమకూర్చి ఇస్తున్నాం. అమరావతి నిర్మాణంలో భాగంగా ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి కూడా భవిష్యత్తులో అభివృద్ధి చెందిన తర్వాత భూములను అమ్మేసి అప్పులన్నీ కట్టే విధంగా డిజైన్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకున్నాం. రాజధాని కట్టాలంటే రూ.లక్షల కోట్లు కావాలని మాజీ సీఎం జగన్ గతంలో అన్నారు. రూ.లక్షల కోట్లు ఏమైనా మేం ఖర్చు చేస్తున్నామా? లేదు కదా. సీఆర్డీఏ ద్వారా నిధుల సమీకరణ జరుగుతోంది. సీఆర్డీఏ ఆధ్వర్యంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి.

భవిష్యత్తులో అభివృద్ధి చెందిన తర్వాత సీఆర్డీఏనే రుణాలు తీర్చేస్తుంది. ఇన్ని రోజులు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారు. వారి జీవితాలతో ఆడుకున్నారు. ఇప్పటికే పోలవరం, అమరావతి ప్రాజెక్టులు పూర్తయి ఉంటే ఇతర జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు వీలుండేది' అని పయ్యావుల పేర్కొన్నారు.

# పన్నులు తగ్గించాలని విజ్ఞప్తి చేయొద్దు

## కేంద్రమంత్రి గడ్కరీ



ఢిల్లీ: జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు.

# ఏపీలో పట్టుకు బీజేపీ బిగ్ స్కెచ్

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజును ఎంపిక చేయడం ద్వారా చంద్రబాబుకు బీజేపీ ఒక విధంగా గట్టి షాక్ ఇచ్చిందనే చెప్పాలి .. ఏపీ బీజేపీలో చంద్రబాబును తీవ్రంగా వ్యతిరేకించేది సోము వీర్రాజు మాత్రమే .. 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం లో భాగమైనప్పటికీ కూడా చంద్రబాబు పై ఉన్న వ్యతిరేకతను ఎక్కడ దాచుకోలేదని అంటారు. పైగా వైసీపీ ప్రభుత్వ హయాంలో కూడా ఆ పార్టీని వీసమెత్తు విమర్శించకుండా బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో సోము వీర్రాజు ముందుండేవారు. చంద్రబాబుకు చెక్ పెట్టేందుకు బీజేపీ సోమును ఎంపిక చేసిందా ? అనే అనుమానాలు కూడా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఏపీ, తమిళనాడులో లాంచ్ ప్యాడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టనున్నట్లు తెలిపారు. చంద్రయాన్-3 ఉపగ్రహం మొత్తం బరువు 4,000 కిలోలు కాగా చంద్రయాన్-4 9,200 కిలోలుంటుందని వెల్లడించారు. చందమామపైకి చేరుకొని, అక్కడి సమూనాలను సేకరించి విజయ వంతంగా రావడం చంద్రయాన్-4 మిషన్ లక్ష్యం. చంద్రుడిపై మన ప్రయోగాల్లో ఇది కీలక మలుపు కానుందని చెబుతున్నారు.

**మహిళా సైంటిస్టులకు ప్రాధాన్యం**

అంతరిక్ష ప్రయోగాల్లో పురుషులతో సమానంగా మహిళా సైంటిస్టులకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు నారాయణన్ పేర్కొన్నారు. చంద్రయాన్, మార్స్ ఆర్బిటార్ మిషన్ ప్రయోగాల్లో మహిళలది కీలక పాత్ర అని ప్రశంసించారు. అమెరికా, భారత్ ఉమ్మడిగా 'నిసార్' శాటిలైట్‌ను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. దాన్ని జీఎస్ఎల్వీ మార్క్-2 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు తెలియజేశారు. పర్యావరణ మార్పులపై అధ్యయనానికి ఈ ఉపగ్రహం తోడ్పడుతుందన్నారు. వాతావరణ పరిస్థితులపై అధ్యయనానికి జి-20 శాటిలైట్ రూపకల్పనలో ఇస్రో నిమగ్నమైంది. ఇందులో 40 శాతం పేలోడ్లు దేశీయంగా అభివృద్ధి చేసినవే కావడం విశేషం. భారత తయారీ రాకెట్లతో ఇప్పటిదాకా 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను ప్రయోగించినట్టు వి.నారాయణన్ వెల్లడించారు. ఇందులో 90 శాతం ప్రయోగాలు గత పదేళ్లలోనే జరిగాయన్నారు.

# భారత్‌తో సంబంధాల పునరుద్ధరణ : కెనడా

(మొదటి పేజీ తరువాయి)

దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ..ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం.. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏప్రిల్ 11న ఒంటిమిట్ట రాములోరి కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో అగ్ని మాపక శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆహ్వానం పత్రికలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు అవసరమైన శ్రీవారి సేవకులను ఏర్పాటు చేయాలని, భక్తులను ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని కోరారు. అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. శాఖలవారీగా అధికారులు చేయనున్న పనులను ఛైర్మన్ కు నివేదించారు. అంతకు ముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి ఛైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు.

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

స్టీరింగ్ రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతాప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కేవీ ప్రదీప్,ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపైనే లారీలు.. వాహనదారుల ఇక్కట్లు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని గోవిందపాలెం దగ్గర నేవి గేటు దగ్గర లారీలు ఇరువైపులా నిలబెట్టాడము వలన వచ్చి పోయే ఆటోలకి, ద్విచక్ర వాహనములుకి ఇబ్బంది కరముగా వున్నది అని, గత ఐదు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి అని దీనిని అధికారులు పట్టించుకోవడం లేదు అని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు లో 80 శాతం వరకు రోడ్డుకు పక్కగా లారీలు నిలిపివేయటం వలన తరుచూ వాహన దారులు,ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు,గురు అవుతున్నారని,ఇలా నిలిపివేయడం వలన జరగరాని ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రయాణీకులు నిలదీస్తున్నారు.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో ఉద్దండపురం విద్యార్థుల ప్రతిభ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** 54 వ భద్రతా వారోత్సవాల సందర్భంగా హెటిరో కంపెనీ సౌజన్యంతో నక్కపల్లిలో నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన ఉద్దండపురం విద్యార్థులకు అనకాపల్లి పెంటకోట కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు ఎమ్మెల్యే సుందరం విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగినది.విద్యార్థులకు ఒక మెమొంటో సర్టిఫికెట్ తో పాటు ఒక గిఫ్ట్ కూడా బహుమతిగా అందజేశారు. పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న దిగుమర్తి ఆశా జీవన్ జ్యోతి వ్యాసరచనలో ద్వితీయ బహుమతి సీనియర్స్ చిత్రకళ పోటీల్లో ఎనిమిదవ తరగతి ఎనిమిదవ తరగతి దొంగల శివాజీ ద్వితీయ బహుమతి జూనియర్స్ చిత్రకళా పోటీల్లో ఆరవ తరగతి ఆవాల రూతూ కు ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతంశెట్టి సత్యారావు అభినందించారు. పాఠశాల కమిటీ చైర్మన్ వెలగా శ్రీను విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫీజుల కోసం పేద విద్యార్థులపై ఒత్తిడి ఒద్దు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):** - భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీఈ ద్వారా చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఆర్టిఇ ద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని కలెక్టర్ విజయ్ కృష్ణన్ కి వినతి పత్ర ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ విద్యార్థులను ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని గతంలో రెండుసార్లు వింత పత్రం కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. గుడ్ షెపర్డ్, విద్యార్థి, శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం లాంటి స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఉచితంగా ఇవ్వాల్సిన సీట్లు కూడా ఫీజులు చెల్లించాలని అత్యంత దుర్మార్గం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉన్నత అధికారులను ఇటువంటి ఆదేశాల జీవోలు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ యాజమాన్యాలు ఆర్టీఈ ద్వారా చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రుల ఫీజులు కట్టకపోతే పరీక్షలు రాయినివ్వమని అది స్కూల్ కి రానివ్వకుండా విద్యార్థి డైరీలో ఫీజు కోసం రాయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఫీజులు అధికంగా వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ ద్వారా చదువుతున్న విద్యార్థులు కట్టిన ఫీజులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు







**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలో కైరిలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో విశాఖపట్నం లయన్స్ క్లబ్ వారు భారీ ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థోపెటిక్,హార్ట్ స్పెషలిస్టులు, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి వాటికి ఉచిత స్క్రీనింగ్లు, టెస్టు రోగులకు ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్యాన్సర్ హాస్పటల్ టీం డాక్టర్ మోహన్ పాత్ర, డాక్టర్ కళ్యాణ్ ప్రసాద్, పుష్ప, కళ్యాణి, బాల సంతోష్, యువరాజు ఫౌండేషన్ టీం తేజశ్రీ,మధువర్షిని, చరిత పాల్గొన్నారు. కైర్లీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఏకే దినేష్ సహాయ సహకారాలు అందించారు. స్థానిక ఫార్మసిస్టులు,కైరెల్లి సిబ్బంది వాలంటీర్లుగా సేవలు వైద్య సేవలు పొందారని, క్యాంపు కోఆర్డినేటర్ డాక్టర్ ఎంకే పాత్ర తెలిపారు.

# 26న జాప్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** జాప్ ( జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో ఈ నెల 26న ఘనంగా ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నట్లు విశాఖ యూనిట్ అధ్యక్షుడు సింగపల్లి శ్రీనివాస్ తెలిపారు. నగరంలో బీవీకే కాలేజ్ ఎదురుగా ఉన్న పౌర గ్రంథాలయం లో నిర్వహించే ఈ వేడుకల్లో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొవాలని కోరారు. జాప్ యూనియన్ ఫౌండర్ ఉప్పల్ లక్ష్మణ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర యూనియన్ నాయకుల సూచనలు మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నిజాయితీగా కష్టపడి పనిచేస్తున్న జర్నలిస్టులకు చిరు సత్కారాలు చేయనున్నామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కీర్తన్ మాట్లాడుతూ ఉగాది సంబరాల సందర్భంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నామని వివరించారు. ప్రతి సభ్యుని కి ఇన్సూరెన్స్ ఇచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు సిహెచ్ కనకరాజు, ట్రెజరర్ సిరికి నాయుడు,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాపర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ వడ్డాది వెంకటేష్, రామకృష్ణ కార్యవర్గ సభ్యులు జి కనకరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ వినతులను గడువులోగా పరిష్కరించాలి

## వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్ ఆదేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** వీఎంఆర్డీఏ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు వచ్చిన ఫిర్యాదులు, వినతులు గడువులోగా పరిష్కరించాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్ విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం 3 వ అంతస్తు లో జరిగిన ప్రజా దర్బార్లో పలువురు తమ వినతులు అందజేశారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి వివరించి, ఆయా సమస్యలు సత్వరమే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఎక్కువగా వచ్చే ప్రైవేట్ లే అవుట్ లకి చెందిన ప్లాట్ ల విషయంలో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ కి ఒకసారి వచ్చిన ఫిర్యాదు తో మరలా వారు మరోసారి రాకుండా, పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ కి సంబందించిన పలు అభ్యంతరాల పై పలువురు ఫిర్యాదులు చేశారు. వాటిని త్వరలో పరిశీలిస్తామని చెప్పారు. సోమవారం ప్రజా దర్బార్ కి మొత్తం 16 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 4 పరిపాలన, 11 ప్లానింగ్, 1 రెవెన్యూ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. సమావేశంలో జేసీ కే రమేష్, ప్రధాన అర్బన్ ప్లానర్ శిల్ప, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యదర్శి మురళీకృష్ణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి స్ఫూర్తితో ప్రజా చైతన్య యాత్రలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** కార్పొరేట్ దిగ్గజాలు అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెట్టడమే కేంద్ర రాష్ట్రాల ధ్యేయంగా కనిపిస్తోందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా సామాజిక విప్లవ నాయకురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో మత చాందస భావాలను రూపుమాపేందుకు సావిత్రిబాయి పూలే కృషి చేశారన్నారు. అయితే నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై ఉద్యమించేందుకు ప్రజా చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. మూడు నెలలుగా గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, రైతులకు చెల్లించాల్సిన చెరకు బకాయిలు సుమారు 35 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఎన్నికల ముందు షుగర్ ఫ్యాక్టరీలను ఆధునికరించి తెరిపిస్తామని, 100 కోట్ల రూపాయల నిధులను కేంద్రం నుంచి రప్పిస్తామని ఇచ్చిన హామీ గాలికి వదిలేశాన్నారు. కేంద్రం ఇవ్వకుంటే తన సొంత నిధులను ఖర్చు పెడతామని హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం, నెలకు 1500 రూపాయలు మహిళలకు ఇస్తామనడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాలు నేటికీ అమలు కాలేదు అన్నారు. సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 14 సహకార చక్కర కర్మాగారాలు గతంలో ఉండేవని, వాటిలో చాలావరకు అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబు అమ్మకాలు చేశారన్నారు. నేడు విశాఖ విజయ పాల డైరీలు కంపెనీ చట్టం కింద మార్చి ప్రజలకు చెల్లించాల్సిన వాటాలు చెల్లించలేదన్నారు.ఫ్యాక్టరీని ఆదుకుంటామని ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఇచ్చిన హామీ ఏమైంది అన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధునీకరణకు ప్రతిపాదనలు పంపినా బడ్జెట్లో కేటాయించకపోవడం సహకార రంగం పట్ల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. రైతులకు సకాలంలో బకాయిలు చెల్లించకపోవడంతో చెరకు విస్తీర్ణత శాతం తగ్గిపోయిందని, దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. పంపిణీ వ్యవస్థకు షుగర్ ను అనుసంధానం చేయడం ద్వారా సహకార చక్కెర కర్మాగారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ పాల్గొన్నారు.

# రమణీయంగా సీతారామస్వామి విగ్రహ ప్రతిష్ట



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని గోవిందపాలెం గ్రామములో శ్రీ శ్రీ శ్రీ సీతారామస్వామి విగ్రహ ప్రతష్ట కార్యక్రమం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఈ కార్యక్రమంలో గోవిందపాలెం సర్పంచ్ మరియు గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు, రాంబిల్లి మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీ జోన్-4 జోనల్ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడు జోన్4 కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూకు సంబంధించి -2, పబ్లిక్ హెల్త్ సంబంధించి-1 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ కృష్ణంరాజు గారు, డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఎలక్ట్రికల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** భారతదేశంలో మహిళా విద్యకు అంకురార్పణ చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలేనని గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, అంబేద్కర్ ఆశయ సాధన సమితి మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని అంబేద్కర్ కాలనీలో సోమవారం సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం జరిగింది . మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేడు మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన సావిత్రిబాయి, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మహిళల విద్య కోసం అనూహ్యమైన కృషి చేశారన్నారు. భారతదేశంలో మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి, దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారన్నారు .ఆమె పాఠశాలకు వెళ్తున్నప్పుడు సమాజం నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొని, బురదతో దాడులకు గురి అయినా, ధైర్యంగా ముందుకు సాగారన్నారు .

ఆమె అనేక రచనలతో తన సామాజిక ఉద్యమాన్ని బలోపేతం చేసిందన్నారు , ఆమె వారసత్వం నేటి తరాలకు స్ఫూర్తి దాయకమన్నారు . ఈ కార్యక్రమంలో మండల సంఘం ప్రతినిధులు పతివాడ నాగభూషణం, సబ్బవరపు మాలి బాబు, కంచిమాల అప్పారావు, తాడి ఎర్ని బాబు, ఉల్లి మహేష్, ఉల్లి పరశురాం, కంకడాల సన్నిబాబు, కాటపల్లి సన్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుని ప్రభ చెట్టు ఘనంగా ఊరేగింపు



**సాలూరు, (విశాఖ సమాచారమ్):-** శ్రీశ్రీశ్రీ సామలమ్మ తల్లి పండగ లో భాగంగా శివాలయానికి వెళ్లే మార్గంలో వీరభద్రుని ప్రభ చెట్టుకు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం చెట్టును సాలూరు పట్టణంలో ఊరేగించారు. వీరభద్ర స్వామి ప్రభ పూజారి జాడ మహేష్ పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం చెట్టును వేణుగోపాల స్వామి ఆలయం, డీలక్స్ సెంటర్, మెయిన్ రోడ్డు, బోసు బొమ్మ సెంటర్, డబ్బి వీధి కే హెచ్ స్కూల్, దబ్బీవీధి రామ మందిరం, పెదకోమటిపేటవీధి, కోట జంక్షన్ మీదుగా మెంటాడ వీధి రామ మందిరం వరకు భారీగా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమం మెంటాడ వీధి పెద్దలు, ప్రజలు, పట్టణ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు పట్టణ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 11-3-2025

# ఎప్పటికో తీర్పు?

మన దేశంలో న్యాయస్థానాల్లో లక్షలాది కేసులు ఏళ్ల తరబడి పెండిరగ్‌లోనే ఉన్నాయి. 1350 పైచిలుకు జైళ్లలో ఎన్నో ఏళ్లుగా మగ్గిపోతున్న సుమారు ఐదు లక్షల మంది ఖైదీల్లో సుమారు 80 శాతం మంది అండర్ ట్రయల్ ఖైదీలుగా ఉంటూ కోర్టుల తీర్పు కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం న్యాయమూర్తుల కొరతే. దేశ జనాభా 140 కోట్లకు చేరినా.. కేసుల సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా.. అందుకు తగినట్లు మన ప్రభుత్వాలు న్యాయమూర్తులను, సిబ్బందిని నియమించడం లేదు. కొత్త కోర్టులు ఏర్పాటుచేయడం లేదు. ఉచిత పథకాలకు, ప్రజాకర్షణ స్కీములకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న పాలకులు పభుత్వ శాఖల్లో నియామకాలు అదనపు భారంగా భావిస్తున్నాయి. ముఖ్యంగా న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి తగనంత నియామకాలు లేకపోవడంతో కేసులు పరిష్కారం కాక ఎందరో అమాయకులు బలవుతున్నారు.

మన న్యాయస్థానాల్లో కేసులు ఏళ్ల తరబడి పెండిరగులో ఉంటూ బాధితులకు సరైన న్యాయం జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఫాయిదా లేని వాయిదాలతో కోర్టులు కేసులను నాన్చుతూ ఎప్పటికీ తీర్పులు ఇవ్వక కేసులు పేరుకుపోయేలా నడుస్తున్న వ్యవస్థ ఉండి ఏమిటి ప్రయోజనం అని సామాన్యులు నిట్టూరుస్తుంటారు. ఎందరో అండర్ ట్రయల్ ఖైదీలుగా జైళ్లలో మగ్గిపోతున్నారు. ఇందులో ఏ తప్పూ చేయని అమాయకులు కూడా ఉంటారు. మన న్యాయస్థానాల్లో ఐదు కోట్లకి పైగా కేసులు ఇప్పటికీ పెండిరగులో ఉన్నాయంటే ట్రయల్స్ ఎంత వేగంగా జరుగుతున్నాయో ఊహించవచ్చు. జాప్యం అనివార్యమై.. చివరకు 80 శాతం కేసుల్లో నిందితులు నిర్దోషులైపోతారు. శిక్షలు పడినా నామమాత్రం. అందుకే మన దేశంలో క్రైం రేటు నానాటికీ పెరుగుతూ ఉంటుంది. ఎంత నేరం చేసినా ఏదోలా బయటపడవచ్చనే ధీమా నేరస్థుల్లో పెరిగిపోతోంది. క్రిమినల్ కేసుల్లో 90% వరకు కేసులు కొట్టివేతకు గురవుతున్నాయంటే ఎంత పటిష్టంగా సాక్ష్యాలు సమర్పిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ దేశంలో నిందితులను కాపాడే అస్త్రాలు.. న్యాయం కంటే సులువుగా దొరికే ఆయుధాలు బెయిల్.. స్టే! ఇవి ఏళ్ల తరబడి అమల్లో ఉంటాయి. దోషులకు రక్షణగా ఉంటాయి.

మన దేశంలో జైళ్లు ఖైదీల్లో పరివర్తన తెచ్చే కేంద్రాలుగా కాక ఖైదీలు మరింత తీవ్రమైన నేరాలు చేసే శిక్షణా కేంద్రాలుగా ఫరిడవిల్లుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. అక్కడ అప్పటికే ఏళ్ల తరబడి తిష్ట వేసుకుని ఉండే సీనియర్ ఖైదీలు తమ అనుభవాన్నంతటినీ రంగరించి మరీ కొత్తవారికి శిక్షణ ఇవ్వడం పరిపాటి. అలా జైల్లో ఉండి కూడా బయట నేరప్రపంచాన్ని శాసించే బడా నేరగాళ్లు ఎందరో ఉన్నారు. బయటికి వచ్చాక అలాంటి నేరస్థులు మరింత పెద్ద బాసులుగా అవతరిస్తారు. ఇదంతా జైళ్లలో ప్రభుత్వ ఖర్చుతో తిని తెగబలిసే క్రమంలో జరిగే పెద్ద ప్రక్రియ. కోర్టుల్లో సకాలంలో న్యాయం జరిగి దోషులకు శిక్షలు పడితేనే నేరాల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుంది.

పంచాంగం

మంగళవారం 11-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరఋతువు
ఫాల్గుణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. ద్వాదశి ప. 8.14 |
| నక్షత్రం | : ఆశ్లేష రా. 2.15 |
| వర్జ్యం | : ప. 2.33 ల 4.05 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫొటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# స్వాతంత్ర్య సమరంలో ముస్లిం వీరనారీమణులు



హైదరాబాద్ నిజాం సంస్థానంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ముస్లిం యోధులుతో పాటు వీరనారీమణులు కూడా పోరాటాలు, త్యాగాలలో మేటి అనిపించుకున్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని 'భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలంగాణ ముస్లిం యోధులు' పుస్తకంలో రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ వివరించి ప్రపంచానికి చాటారు.అలాంటి ఎంతో మంది ముస్లిం మహిళల జీవన రేఖలను ప్రపంచానికి అందించిన కలం వీరుడు నశీర్.

ఇరాన్ నుంచి ఇండియా వచ్చి స్థిరపడిన కులీనమహిళ ఫక్రుల్ హాజియా హసన్.ఆమె విలక్షణ మైన మహిళ.ఆమె 1870లో జన్మించి వందేళ్ల జీవించారు.ఆమె భర్త నిజాం సంస్థానంలో అధికారి.ఆయన ఉద్యోగం రీత్యా అనేక ప్రాంతాల్లో పర్యటించేవారు.ఆయనతో పాటు ఆమె కూడా తిరిగి అనేక భాషలను నేర్చుకున్నారు. ఆంగ్లం, మరాఠీ, కన్నడ, గుజరాతీలే కాకుండా తెలుగు కూడా నేర్చుకున్నారు. ఆమె స్వాతంత్ర్యోద్యమంలో సర్వం ధారపోసారు.గాంధీ, నెహ్రూ, బోస్, అబ్దుల్ కలాం ఆజాద్ వంటి ప్రముఖులు గౌరవంగా ఆమెను 'అమ్మా జాన్'అని పిలిచేవారు. హైదరాబాద్ లోని ట్రూప్ బజారులో 'అబిద్ మంజిల్' ఆమె నివాసం.1920లలో సహాయనిరాకరణ-ఖిలాఫత్ ఉద్యమం లో భాగంగా విదేశీ వస్త్రాలను తగులబెట్టారు. ఆరోజుల్లో మహిళలు ముఖ్యంగా బాలికల దుస్థితి గమనించి వారి అభ్యున్నతికి కృషి చేశారు.విద్యార్జనతో విజ్ఞానం,అభ్యున్నతి సాధించవచ్చని నమ్మి బాలికల్లో విద్యాభివృద్ధికి పలు పాఠశాలలు నెలకొల్పడానికి కృషి చేశారు. బ్రిటీష్ వారి కీలుబొమ్మ నిజాం రాజ్యంలో నివసిస్తున్నా జాతీయోద్యమంలో చురుకైన పాత్ర వహించారు.

**వీరమాత ఫ్రక్రుల్ హాజియా హసన్**

మహాత్ముని పిలుపు మేరకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడమేకాక తన ముగ్గురు కుమారులనూ అదే బాట పట్టించిన వీరమాత ఫ్రక్రుల్ హాజియా హసన్.అజాద్ హిందూ ఫౌజ్ స్థాపించిన సుభాష్ చంద్రబోస్ కు చిన్న కుమారుడు విద్యావేత్త అబిద్ హసన్ ప్రధాన సహచరుడు. ఆమె పెద్దకుమారుడు బద్రుల్ హసన్ గాంధీ వెంట నడిచారు. చిన్న కుమారుడు అబిద్ హసన్ 'నేతాజీ,'జైహింద్' నినాదాలు సృష్టికర్తగా చెబుతారు. రెండో కుమారుడు జాఫర్ హసన్ గాంధీ బాటలో తల్లి పక్షాన నిలిచారు. తాను నడవడమేకాక తన కుమారులనూ స్వాతంత్ర్య ఉద్యమంలో నడిపించిన ఫ్రక్రుల్ హాజియా హసన్ ధన్యజీవి.

భారత స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్న మరో ముస్లిం మహిళ మాసుమా బేగం.ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేసిన తొలి ముస్లిం మహిళ మాసుమాబేగం. భారత్ లోనూ ఆమె తొలి ముస్లిం మంత్రి.ఆమె కుటుంబ సభ్యులు స్వతంత్ర భారతంలో పలు ఉన్నత పదవులు అలంకరించారు. చిన్నతనంనుంచి ఆమె విద్యావంతురాలు. సంఘసేవిక అయిన తల్లి తయ్యాబా బేగం ప్రభావం ఆమెపై ఉంది. స్వతంత్ర భావాలుగల మహిళగా పత్రికల్లో వ్యాసాలు రాసారు. మహిళల జీవితాలను ఇతివృత్తంగా తీసుకుని నవలలు కూడా రాసారు. 1922లో తమసమీప బంధువు హుసైన్ అలీఖాన్ ను వివాహంచేసుకున్నారు. సంఘ సేవకరాలుగా, మహిళా సంస్థ స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేసారు. భారత జాతీయ కాంగ్రెస్ లో చేరి సంఘసేవా కార్యకర్తగా సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేసారు.రెండుసార్లు ఎమ్మెల్యే గా విజయం సాధించారు.సంజీవయ్య మంత్రివర్గంలో పనిచేసారు.

**పోరాటయోధురాలు ఆసిఫ్ ఆయేషా బేగం**

జాతీయోద్యమం,తెలంగాణ రైతాంగ ప్రత్యక్ష పోరులో కార్యాచరణకు దిగిన వారికి శిక్షలు పడ్డాయి.వారివివరాలు పోలీసు రికార్డుల్లో ఎక్కడంతో కొంతలో కొంత వారి వివరాలు లభిస్తున్నాయి.కాని పరోక్షంగా పోరాట యోధులకు సహాయసహకారాలు అందించిన మహిళా తల్లులు ఎందరో ఉన్నారు. వారి వివరాలు దొరకడం చాలా కష్టసాధ్యం.అలా పోలీసు రికార్డుననుసరించి చరిత్రకెక్కిన తెలంగాణ మహిళా యోధురాలు జాబ్ హమీద్ అలీఖాన్ కుమార్తె ఆఫీస్ ఆయేషా బేగం.తండ్రి కూడా స్వాతంత్ర్య సమర యోధుడు కావడంతో ఆమె హైదరాబాద్ కేంద్రంగా జాతీయోద్యమంలో భాగం అయ్యారు. భారత్ లో విలీనం విషయంలో నిరాకరించిన నిజాంపై ఆమె నిరసన గళం విప్పారు.ఈ నిరసనలు పెరిగి ఉద్యమం స్థాయికి చేరుకున్నాయి. నిజాం ప్రభుత్వం నిరసన కారులను నిర్బంధించింది. అప్పుడు విలీనోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయేషా బేగం కూడా జైలు పాలయ్యారు.అలా ఉద్యమంలో పాల్గొన్న ముస్లిం స్త్రీ మూర్తుల వివరాలు చరిత్రకు దూరంగానే ఉన్నాయి.

**మతమౌడ్యానికి ఎదురు నిలిచిన సోదరీమణులు**

మరో యోధురాలు జమాలున్నీసా బాజి. తెలంగాణ సాయుధపోరాటంలో ప్రజల పక్షం వహించిన ఉద్యమకారి. ఈమె 1915లో హైదరాబాద్ లో జన్మించారు. చిన్నతనం నుంచే స్వేచ్ఛా భావాలు అలవరచుకుంది. బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి, మతమౌడ్యానికి, ఛాందసవాదనికి వ్యతిరేకంగా వస్తున్న'నిగార్' పత్రిక 13ఏళ్ల వయస్సు నుంచి చదివేది.' మతపరమైన ఛాందసభావాలను వ్యతిరేకించేవారు, అందుకు మమ్మల్ని కాఫీర్లుఅనేవాళ్లు' అని ఆమె చెప్పుకున్నారు. 'మా అత్తింటివారు సంకుచిత భావాలు ఉన్నవారు.అందుకు కొంతకాలం కష్టాలు తప్పలేదు.'అన్నారు. స్వదేశీ ఉద్యమంలో బాజి పాల్గొన్నారు.కవి మౌలానా హస్రత్ మోహిని ప్రభావంతో స్వాతంత్ర్య ఉద్యమం పట్ల అనురక్తి కలిగింది. ఆ తరువాత క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనకపోయినా ఉద్యమాన్ని బలపరిచారు. గాంధీ కంటే బోస్ అభిప్రాయాలతో ఏకీభవించేది.స్వయంగా ఆంగ్లం, ఊర్దు నేర్చుకున్నారు. జాతీయోద్యమంలో ఉంటూ ఆమె,సోదరి రజియా, సోదరులుఅన్వర్, జాఫర్, హఫీజులు కమ్యూనిస్టు పార్టీ పట్ల ప్రభావిత మైనారు. నిజాం ప్రభుత్వం పార్టీ పై నిషేధం విధించడంతో 'అజ్ఞాతంలో ఉన్నవాళ్లు మా ఇంటికి వచ్చి పోతుండేవారు.నా సోదరులు అరెస్టు అయ్యార'ని తెలిపింది.కుటుంబం మొత్తం కమ్యూనిస్టులు కావడం,నిబద్ధత పాటించడం వల్ల పార్టీ లో ఆ కుటుంబానికి మంచిపేరు వచ్చింది. చివరివరకూ ఆమె కమ్యూనిస్టు గా కొనసాగింది.ఈ పోరాటంలో సోదరుల ఆరోగ్యం దెబ్బతిని చనిపోయారు. ప్రజలకోసం, మహిళా సంక్షేమం కోసం పాటుపడిన బాజి ధన్యురాలు.బాజి సోదరి రజియా బేగం కూడా బాజితో పాటు స్వదేశీ ఉద్యమం,జాతీయోద్యమం, కమ్యూనిస్టు పోరాటాల్లో పాల్గొన్నారు.సాహితీవాసన ఉండడంతో నిగార్ లాంటి పత్రికలు చదివే వారు. రావి నారాయణరెడ్డి నాయకత్వంలో పని చేసారు. అధ్యాపకురాలిగా పనిచేస్తూ ప్రజా ఉద్యమాలతో గడిపి జీవితాంతం అవివాహితగా మిగిలిపోయింది.ఈ సోదరీ మణులు జాతీయ, విలీన,తెలంగాణ పోరాట, కమ్యూనిస్టు ఉద్యమాలలో తమ కంటూ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసు కున్నారు. చివరిగా నిజాం మద్దతు దారులైన రజాకార్ల నుంచి,తెలంగాణ రైతు పోరాటం యోధులకు భారత సైన్యం నుంచి రక్షణ కల్పించి వారికి అండగా నిలిచిన తల్లి జైనాబీ ప్రధమురాలు. తెలంగాణ రైతాంగ పోరాట యోధులకు ఆశ్రయం కల్పించడం, ఆతిథ్యమివ్వడం, ఆయుధాలు అందివ్వడం, శత్రువు సమాచారం చెప్పడం వంటి తెలంగాణ మహిళలు సమర్ధవంతంగా నిర్వహించారు. అలాంటి వారిలో హాలియా మండలం రాజవరానికి చెందిన పేదరాలు జైనాబీ పోరాటయోధులకు అన్నపానీయాలు అందిస్తూ అన్నపూర్ణగా వ్యవహరించింది. చల్లా సీతారాం రెడ్డి కొరియర్ గా వ్యవహరించారు. ప్రజాపక్షంగా భాగస్వామ్యాన్ని అందించిన సాహసి ఆమె.ఒకసారి సైనికులు సీతారాం ఆచూకీ చెప్పమని ఆమెను బూటు కాళ్లతో తొక్కినా చెప్పలేదు. తెలంగాణలో జరిగిన అన్ని పోరాటాల్లోనూ పురుషులతో పాటు ముస్లిం మహిళలు కూడా క్రియాశీలకంగా వ్యవహరించి ప్రజా పక్షం వహించి చరిత్ర పుటల్లో స్థానం సంపాదించి ధన్యజీవులయ్యారు.

**-ఎం.వి.రామారావు, 8074129668**



## మరో అన్నమయ్య అన్నామయ్యా..!

వినరో భాగ్యము విష్ణుకథ..
అంతే భాగ్యము
గరిమెళ్ళ బాలకృష్ణది కదా..

శ్రీహరి నందకము
అన్నమయ్యగా
అవతరిస్తే..
ఆ అన్నమయ్య కీర్తనలు
ఆరు వందలు గానం చేసి
తరించలేదా గరిమెళ్ళ..
మెచ్చలేదా జగమెల్ల..!

ఆయన గొంతులో
అదోలాంటి మార్దవం..
అన్నమయ్య కీర్తనకు
సరిపోయే రవం..
అందుకోసమే పుట్టాడేమో
ఈ ప్రసాదు..
సంగీత సరస్వతి వరప్రసాదమై..
వెంకయ్య సన్నిధే
తన కీర్తనల కీర్తి ప్రాసాదమై..!

పుడుతూనే ఆలపించాడా..
ఆలపించడం కోసమే పుట్టాడా
ఏదేమైనా పెట్టిపుట్టాడీ బాలకృష్ణ...
ఎప్పటికీ తీరని సంగీత తృష్ణ..!

పాడావు..పొగిడావు..
రాసావు..వాసికెక్కావు..
ఏం చేసినా
అన్నమయ్యే ఆలంబన..
ఆ వాగ్గేయకారుని స్తుతి
నీ వాంగ్మయమై..
ఆరొందల కీర్తనలు
నీ వాంగ్మూలమై..
అన్నమయ్య పాటలు
నీ బాటలై..
ఇదిగో ..ఈ రోజున
నీ పరమపదానికి
దారులై..
రాగ ధారలై..
ఏడుకొండలు
నీ స్వర విన్యాసాలకు
ఆవాసాలై..
శ్రీనివాస మందిరాల్లో
సదా నీ కీర్తనలు
మందారాలై..
నిలిచే భాగ్యము
నీ సౌభాగ్యమై..!

తాళ్ళపాక అన్నమయ్య
కీర్తనలేమో వేనవేలు..
మరి నువ్వు పాడినవి
ఆరొందలు
(శ్రీనివాసుని సన్నిధి నుంచి
శ్రీహరి సన్నిధికి చేరిన బాలకృష్ణ
ప్రసాద్ గరిమళ్ళకు
ప్రణామాలు అర్పిస్తూ ..)

**- సురేష్, 9948546286**

## పిచ్చుకలకు పరమాత్మ రక్ష



పాండవులు, కౌరవులకు మధ్య శత్రుత్వం పెరిగిపోయింది. వారి మధ్య యుద్ధం జరగడానికి కురుక్షేత్రం అనే చోట చెట్లను తొలగించడానికి ఏనుగులను ఉపయోగించారు.

అయితే అక్కడ ఓ చెట్టుపై ఓ పిచ్చుక తన పిల్లలతో నివాసముంటోంది. ఆ చెట్టుని ఓ ఏనుగు తన తొండంతో చుట్టి నేలకూల్చగా పిచ్చుక తన పిల్లలతో సహా కింద పడిపోయింది.

ఆ సమయంలో అటూ ఇటూ చూస్తున్న కృష్ణార్జునులకు కిందపడి బాధపడుతున్న పిచ్చుకలు కనిపించాయి.

తల్లి పిచ్చుక కృష్ణుడి వద్దకు ఎగురుకుంటూ వచ్చి "కృష్ణా! ఇక్కడ ఏం జరుగుతోంది...చెట్లను ఎందుకు కూలుస్తున్నారు?" అని అడిగింది.

"త్వరలో జరగనున్న భారతయుద్ధం కోసం చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు" అన్నాడు కృష్ణుడు.

"అలాగా. మరి ఇంకా ఎగరడం తెలీని నా పిల్లల పరిస్థితి ఏం కావాలి? వాటిని నేనెలా కాపాడుకుంటాను? నువ్వే వాటిని ఆదుకోవాలి" అని ప్రాధేయపడింది తల్లి పిచ్చుక.

అంతట కృష్ణుడు "ప్రకృతిని జయించడం ఎవరివల్లవుతుంది? కాలచక్రం ఆగదుగా. తిరుగుతూనే ఉంటుంది. అది తన పని చేసుకుపోతుంది" అంటూ ముందుకు నడిచాడు.

"అర్జునా, నీ బాణం ఇవ్వు, నాకు కాస్త పనుంది" అన్నాడు కృష్ణుడు.

పిచ్చుకులను నిరాశ్రయపరచిన ఏనుగు మీదకు కృష్ణుడు బాణం సంధించాడు.

బాణం ఏనుగుని హతమార్చక దాని మెడలో ఉన్న గంటను తెంపగా అది కింద పడింది.

అది చూసి అర్జునుడు ఫకాలున నవ్వాడు. బాణం ఎక్కుపెట్టడం తెలీలేదా అన్నట్టుందా నవ్వు.

"కృష్ణా, నాకు చెప్తే నేనా ఏనుగుని క్షణంలో నేల కూల్చేసేవాడినిగా, బాణం ఇటివ్వు కృష్ణా" అన్నాడు అర్జునుడు.

అయితే కృష్ణుడు అర్జునుడికి బాణాన్నిస్తూ "దాన్ని జాగర్తగా ఉంచు. ఏనుగుని చంపడం నాకిష్టం లేద"న్నాడు కృష్ణుడు.

"మరెందుకు ఏనుగుమీద బాణం వేసినట్టు" అడిగాడు అర్జునుడు.

"అమాయక జీవులైన పిచ్చుకల గూటిని పాడు చేసినందుకు ఏనుగుకి విధించిన దండన" అన్నాడు కృష్ణుడు.

అనంతరం కురుక్షేత్రపోరు భీకరంగా జరిగింది. చివరికి పాండవులు గెలిచారు.

అర్జునుడు, కృష్ణుడు కదనరంగంలో తిరుగుతూ తిరుగుతూ ఏనుగు మెడలోంచి కింద పడిన గంట దగ్గరకు వచ్చారు.

"అర్జునా, ఆ గంటను తీసివ్వు" అన్నాడు కృష్ణుడు.

"ఎన్నో ముఖ్యమైన పనులుండగా, ఇప్పుడీ గంటతో పనేముంది. ఇదిప్పుడు అవసరమా" అంటూనే ఆ గంటను తీసిచ్చాడు అర్జునుడు. అప్పుడు గంటలో ఇంతకాలమూ సురక్షితంగా ఉన్న పిచ్చుకలు రివ్వుమని ఎగురుకుంటూ బయటకు వచ్చాయి.

అది చూసి అర్జునుడు ఆశ్చర్యపోయాడు.

పద్దెనిమిది రోజులుగా తనను, పిల్లలను కాపాడిన కృష్ణుడికి తల్లి పిచ్చుక నమస్కరించింది. ఆశీర్వదించాడు కృష్ణుడు.

"నన్ను మన్నించు కృష్ణా. బాణం సరిగ్గా సంధించలేకపోయావేమిటి చెప్మా అని నిన్ను హేళనగా చూసి నాడు నవ్వినందుకు నన్ను మన్నించు. కానీ నువ్వీ పిచ్చుకలను కాపాడటం కోసం ఆ రోజు ఆ పని చేసావన్నది ఇప్పుడు అర్థమైంది" అన్నాడు అర్జునుడు.

నిజమేగా, కృష్ణుడు ఒక్కడికే నిజానిజాలు తెలుసు. ఎందుకంటే కాలచక్రాన్ని నడిపించేది అతనొక్కడే కదా.

**- యామిజాల జగదీశ్, సీనియర్ జర్నలిస్టు**

## రైతులు నాటౌట్‌గా నిలవాలి



వికెట్ పడిపోతేనే దేశం ఓడిపోతుందేమోనని భయపడే దేశ భక్తులారా..
ఈ విషయాలపై ఎప్పుడ్కెనా దృష్టి పెట్టారా?
ఒక్కసారి ఆలోచించండి!
దేశానికి అన్నం పెట్టే దేహాలెన్నో పడిపోతున్నాయ్
పట్టించుకుంటున్నావా?
ఇష్టమయిన క్రికెటరెవరో వంద పరుగులు
చెయ్యాలని దేవుణ్ణి మొక్కుకున్నట్లు,
నీకు తెలిసిన రైతు ఎవరైనా
వంద బస్తాలు పండిరచాలని
ఎప్పుడ్కెనా మనసారా కోరుకున్నావా?
రెండు గంటలు బ్యాటు పట్టుకొని ఆడినతను గాడ్ అయితే
నీకు జీవితాంతం బువ్వ పెట్టే రైతన్నకే పేరు పెడుతావ్ ?
దేశాన్ని గెలిపించడానికి కొన్ని బంతులే ఉన్నాయని తెలిస్తేనే..
టెన్షన్ పడి గొంతు తడుపుకుంటావ్!
దేశాన్ని బతికించే నదులు, చెరువులు
కొన్ని మాత్రమే నీళ్లతో ఉన్నాయనే ఆందోళన నీకుందా ?
నీకు సంతోషం ఇచ్చే ఆటగాళ్ళను నీకు ఇష్టమైన రీతిలో ఎంకరేజ్ చేస్తుంటావ్
నిన్ను బతికించే రైతులనెవరూ ప్రోత్సహించడం లేదని తెలుసా!
నీకు ఏ స్టేడియంలో పిచ్ ఎలా ఉంటుందో తెలుసు కానీ నీ ఊరిలో మార్కెట్ యార్డు అసలెక్కడుందో..
ఎలాంటి పరిస్థితుల్లో ఉందో తెలుసా?
అన్నం తింటూ కూడా ..
పాకిస్తానీ టీంని దేశంలోకి రానియ్యాలా.. వద్దా? అని ఆలోచిస్తుంటావ్..
అసలు నీ చేతిలో ఉన్నది స్వదేశీ బియ్యమో..
విదేశీ దిగుమతి బియ్యమో తెలుసా?
ఇండియన్ క్రికెట్ బోర్డో , క్రికెట్ టీమో చేసే తప్పొప్పులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటావ్
వ్యవసాయానికి పెట్టింది పేరైన దేశంలో
ప్రభుత్వాలు చేసే తప్పొప్పుల్ని
అసలెప్పుడ్కెనా పట్టించుకున్నావా?
ఎవరు ఎప్పుడు ఎంత స్కోర్ చేసారో తెలిసిన నీకు రోజూ ఎక్కడెక్కడ ఎంతమంది రైతులు చస్తున్నారో తెలుసా?
ఎప్పుడయినాగిట్టు బాటు ధరలకోసమో , విద్యుత్తుకోసమో పోరాటం చేస్తూ
లాఠీ దెబ్బలు తింటూ పరిగెత్తే రైతన్నల బాధలు చూసావా?
ఏ దేశం బౌలరు ఎలా బాల్ వేస్తాడో తెలిసిన నువ్వు రాజ్యం, దళారీలు ఎలా రైతులను మోసం చేస్తున్నారో ఏనాడ్కెనా ఆలోచించావా?
కామెంట్రీలు వింటూ టీవీలకు అతుక్కుపోయే నువ్వు..
రైతుల గురించి చర్చా కార్యక్రమాలు ఏనాడ్కెనాచూసావా ?
పది మంది ఆడే ఆటకోసం లక్షల మంది ఒక్కటౌతున్నాం
కోట్లమంది ఆకలి తీర్చే రైతుల కోసం ఏం చేస్తున్నాం!?
ఇండియా గెలవాల్సింది స్టేడియాల్లో కాదు
పచ్చని పొలాల్లో ...
అందుకు రైతులు నాటౌట్ గా నిలవాలి

# ఫార్మా పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించాలి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరవాడ, అచ్యుతాపురం లో సుమారు 205 ఫార్మా పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో 54వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 25 మంది ఫార్మా పరిశ్రమల్లో వివిధ ప్రమాదాలు లో మృతి చెందారని గనిశెట్టి గుర్తుచేశారు. 59 మంది అస్వస్థత గురవడం, గాయపడం జరిగిందన్నారు. సెనర్జిన్ ఫార్మా ప్రమాదం జరిగినప్పుడు ఐఏఎస్ మిశ్రా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ నివేదిక ఏమైందని ప్రశ్నించారు. కార్మిక శాఖ మంత్రి వాస్తవాలను దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేవలం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు మంది మాత్రమే మృతి చెందినట్లు పేర్కోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాలకు అండగా నిలవడం వలన భద్రత ఆడిట్ నిర్వహించకపోవడం, ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తించిన లోపాల ఆధారంగా యాజమాన్యాలపై చర్యలు లేకపోవడం , యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నాయని భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు భద్రతకి ప్రాధాన్యత ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఫార్మా పరిశ్రమల్లో భద్రత ఆడిట్ నిర్వహించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏర్పాటుచేసిన కమిటీ నివేదికను వెంటనే బయట పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి చిన్నారావు, కేదార్ బాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలో ప్రసిద్ధి చెందిన దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా సోమవారం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ధ్వజారోహణం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించి గరుడ ఆల్వార్లకు ఆగమ శాస్త్ర ప్రకారం గా పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి గోవింద నామస్మరణతో, ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా దేవాలయం ప్రధాన అర్చకులు పుల ఖండం విజయబాబు, పుల ఖండం గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి టి రాజ సులోచన అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళి మురళి, కొణతాల అరుణ, వేదుల సూర్యప్రభ, సోమాదుల తులసి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

## రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించిందనీ పత్రికా విలేకరులతో నిర్వహించిన సమావేశంలో తాతయ్య బాబు మాట్లాడారు.లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్, మెప్మా, ఎంస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. మహిళలు, పిల్లల భద్రత కోసం సీఎం చంద్రబాబు శక్తి బృందాలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని 55,607 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 48,909 మంది హెల్పర్‌లకు ప్రయోజనం చేకూర్చేందుకు గ్రాట్యుటీని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.1.79 లక్షల నుండి రూ.2.32 లక్షలు ఆదాయం రానుంది. అలాగే హెల్పర్లలకు రూ.1.09 లక్షల నుండి రూ. 1.41 లక్షలు రానున్నాయి. ప్రభుత్వం ఈ పథకం అమలు చేసేందుకు ఏటా 17.73 కోట్లు కేటాయిచనుంది. ఆశా వర్కర్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న గ్రాట్యుటీని సీఎం అమలు చేశారు. పదవీ విరమణ పొందిన, మరణించిన ఆశా వర్కర్లకు జూన్ 2024 నుండి గ్రాట్యుటీ అమలు చేయబడుతుంది. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సుమారు పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రాష్ట్రంలో 1000 మంది మహిళలు రూ.లక్ష వరకు రుణాలు మంజూరు చేయనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో తొమ్మిది లక్షల స్వయం సహాయక సంఘాలు కోటి మూడు లక్షల మంది సభ్యులతో పనిచేస్తున్నాయన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో ఉపాధి పొందడమే కాకుండా యూనిట్లు ఏర్పాటు చేసి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని తాతయ్య బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మహిళా జనరల్ సెక్రెటరీ సుంకల రమణమ్మ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కోట నిలవేణి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాయల ప్రసన్న, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ వేదుల సూర్య ప్రభ, పెదపాటి కళ్యాణి, పోతల రమణమ్మ, బత్తుల లక్ష్మి, మహిళలు తదితులు పాల్గొన్నారు.

# నాగులాపల్లి గ్రోయిన్ కు తక్షణమే మరమ్మతులు

## కోన లక్ష్మణ డిమాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలో గల మూలపేట గ్రామం వద్ద శారదానది అనుకోని ఉన్న ఆనకట్ట నాగుల పల్లి గ్రోయిన్ శిథిలావస్థ కు చేరి నదిలో ఉన్న నీరు వృధాగా సముద్రం పాలవుతుందని తక్షణమే మరమ్మత్తులు జరిపించి ప్రజలు కు త్రాగునీరు, రైతులకు సాగు నీరు అందించాలని గ్రామ అభివృద్ధి పోరాట కమిటి కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్ డి వో కార్యాలయం లో స్పందన కార్యక్రమంలో ఏ వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రోయిన్ పై అనేక సార్లు పలు రూపంలో అధికారులు కు పిర్యాదు లు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రోయి న్ పై అనకాపల్లి పట్టణం తో పాటు 10 గ్రామాల ప్రజలు, రైతులు ఆధారపడి ఉన్నారని రానున్న , ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఎమ్మెల్యే, కొణతాల రామకృష్ణ, సంబంధించిన అధికారులు గ్రోయిన్ మరమ్మత్తులు చేపట్టాలని, లేకుంటే గ్రామస్తులు, రైతులు, ప్రజా సంఘాలు అధ్వర్యంలో అందోళన లు చేస్తాం అని తెలిపారు. కార్యక్రమం లో వాయి బోయిన శేఖర్, చిన్ని సత్తిబాబు, మారేడి పూడి సత్యనారాయణ, వై సాయిబాబు పాల్గొన్నారు.

# శ్రీ నూకంబిక ఆలయ పునర్నిర్మాణం పనులను పరిశీలించిన కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ని ఆదివారం మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి రాష్ట్ర పండుగగా జరుగుతున్న సందర్భంగా ఈ సంవత్సరం ఉత్సవాలు భారీగా ఏర్పాటు చేయాలని అనకాపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండగ వాతావరణం లో జరిపించాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ట్రాఫిక్, ప్రధాన కూడలి యందు భారీ ఆర్చిలు ఏర్పాటు చేసి జాతరకు నెలరోజుల ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు జరగాలని తెలియజేశారు. ఆలయానికి వచ్చిన ఆయనకు దేవాదాయ శాఖ ఉప కమిషనర్, ఆలయ ఈవో ఎన్ సుజాత ,ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆకట్టుకున్న కోలాటం పోటీలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రమైన పరవాడ గ్రామ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు 9, 10,11 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి జిల్లాస్థాయి ఆహ్వాన కోలాటం పోటీలను స్థానిక సీఐ మల్లికార్జున రావు, గ్రామ పెద్దలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ పోటీలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో 15 జట్లు పాల్గొనగా మొదటి బహుమతిగా 12 వేలు రూ .మంత్రిపాలెం , రెండవ బహుమతిగా 10 వేలు రూ .లక్కవరం , మూడవ బహుమతిగా 8 వేలు రూ. గొల్లల పాలెం, నాలుగవ బహుమతిగా 6 వేలు రూ.. వెంకటపతిపాలెం, ఐదవ బహుమతిగా 4 వేలు రూ.. జాజులు వాణి పాలెం గ్రామాల జట్లు గెలుపొందాయి. వీరికి సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, పెద్ద చెరువు ఆయకట్టుదారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు గండి నమో, కే సోమునాయుడు వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, సిరిపురపు రాజేష్, గండి ఈశ్వరరావు, కే చిన్న, చుక్క నమో, ఎస్ అక్కునాయుడు, పైల జోగినాయుడు, రొంగళి అప్పలనాయుడు, రాజాన సత్యం, బంగారం, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రమేష్‌ను కలిసిన ఎమ్మెల్సీ శ్రీనివాసులు



**అనకాపల్లి, (విశాఖ నమాచారమ్):-** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన గాదె శ్రీనివాసులు నాయుడు అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.అద్భుతమైన విజయం అందుకున్న గాదె శ్రీనివాసులు నాయుడు ను సి.ఎం రమేష్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగాశు భాకాం క్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు ఉపధ్యాయ సంఘం ప్రతినిధులు గెలుపు కొరకు చేసిన కృషిని ఎంపీ సీఎం రమేష్ కి వివరించి ఎం.పీ సి.ఎం రమేష్‌ని సత్కరించి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు.

# ఢిల్లీ సీఎంతో అగర్వాల్ భేటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** నగరంలోని ప్రసిద్ధ సామాజిక కార్యకర్త మరియు భారతీయ జనతా పార్టీ సభ్యుడు కపిల్ అగర్వాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాను అధికారికంగా కలిసి ఆమె విజయంపై అభినందనలు తెలిపారు!

దీనితో పాటు, శ్యామ్ బాబా యొక్క ప్రసిద్ధ భజన గాయని మీను శర్మను కలిసే ఆశీర్వాదం కూడా నేను తీసుకున్నాను! అతని కుటుంబ సభ్యులు కూడా అతనితో పాటు ఉన్నారు!

# డైట్ లో 'మెషిన్ లెర్నింగ్ మేడ్ ఈజీ' అంశంపై అవగాహన

డైట్ కళాశాల లో "మెషీన్ లెర్నింగ్ మేడ్ ఈజీ" అంశం పై అవగాహన సదస్సు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం గెస్ట్ లెక్చర్ నిర్వహించడం జరిగింది. ఈ గెస్ట్ లెక్చర్ ఆన్ "మెషీన్ లెర్నింగ్ మేడ్ ఈజీ" కి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఈదర శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ ప్రొఫెసర్, హెచ్ఏజి స్కోప్ ఏ విఐటి-ఏపి యునివర్సిటీ నుండి విచ్చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఈదర శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఇంకా మెషీన్ లెర్నింగ్ లో మెలకువలు, అడ్వాన్స్ అంశం అయిన క్వాంటం కంప్యూటింగ్, డీప్ లెర్నింగ్ అంశాలపైన అవగాహన కల్పించారు. మెషిన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, వినోదం వంటి పరిశ్రమలను రూపాంతరం చెందిస్తున్నాయని, ఈ సాంకేతికతలు డేటా నుండి నేర్చుకునే సామర్థ్యాన్ని యంత్రాలకు అందిస్తాయని, నిర్ణయాల పరంగా మెరుగైన సామర్థ్యం పెరుగుతుందని అయితే, ఇవి అనేక ప్రయోజనాలను అందించినప్పటికీ, డేటా గోప్యత, పక్షపాతం, నైతిక పరమైన సమస్యలు వంటి సవాళ్లు ఉన్నాయని, సమర్థవంతమైన, న్యాయమైన అభివృద్ధి మరియు వినియోగాన్ని నిర్ధారించేందుకు ఈ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పై అంశాలతో పాటు సాఫ్ట్వేర్ మార్కెట్ మరియు ఇతర రంగాలపైన, ప్రొజెక్ట్ అండ్ ఇన్నోవేషన్స్ పైన రియల్ లైఫ్ ఉదాహరణలతో, ప్రాక్టికల్ విధానాలతో చక్కగా వివరించారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు మాట్లాడుతూ ఈ మిషన్ లెర్నింగ్ మేడిజీ కార్యక్రమం ద్వారా ఈ యొక్క సెమినర్నును విద్యార్థులందరూ సద్వినియోగపరచుకొని ఆధునిక టెక్నాలజీతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు తయారు చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. వైకుంఠ రావు , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గణేష్ ప్రసాద్ రెడ్డి , సియస్ఈయమ్ విభాగాధిపతి ఎ. వెంకటేశ్వరరావు , ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతికి వస్తున్నాం అర్ధ శత దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతి వస్తున్నాం చిత్రం ఈ సంక్రాంతికి విడుదలై ఘన విజయాన్ని సొంతం చేసుకొని అనేక రికార్డులను సాధించి విజయవంతంగా అనకాపల్లి శిరిడి సాయి థియేటర్లో 50 రోజులు ప్రదర్శన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అనకాపల్లి పట్టణ వెంకటేష్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పి. చందు మాట్లాడుతూ.. కేవలం 40 కోట్ల బడ్జెట్లో రూపొందించబడిన ఈ చిత్రం 300 కోట్లు పైచిలుకు వసూళ్లు రాబట్టి నిర్మాతకు 150 కోట్లు నికర లాభాన్ని అందించి విడుదలైన ప్రతి కేంద్రంలో కొత్త రికార్డులను సృష్టించి కలెక్షన్ లో సరికొత్త రికార్డులను సాధించి విక్టరీ వెంకటేష్ నట ప్రస్థానంలో నంబర్ వన్ స్థానాన్ని సాధించి రీజనల్ చిత్రాల్లో ఆల్ టైం ఇండస్ట్రీ రికార్డ్ సృష్టించినది అని చెప్పారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర థియేటర్ యాజమాన్యం వారికి మరియు ఏజెంట్ సత్యనారాయణ కి షీల్డ్ ప్రధానం చేశారు. అలాగే థియేటర్ మేనేజర్ ప్రసాద్ చేతుల మీదుగా విజయోత్సవ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా థియేటర్ సిబ్బందికి స్టీల్ క్యారేజీలు అందజేశారు. హెల్పింగ్ హాండ్స్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న అభిమానులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ,మల్ల శ్రీను , జోగేంద్ర,రాజు తదితరులు ఈ చిత్రం సాధించిన విజయం అమోఘమైనదని ఇటువంటి చిత్రాలు తెలుగు సినిమా పరిశ్రమకు ఎంతో అవసరమని వెంకటేష్ అంటే అందరి హీరోల అభిమానులు తమ స్వంత హీరోగా అభిమానిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ వెంకటేష్ ఫ్యాన్స్ అధ్యక్ష కార్యదర్శులు లాయర్ శీను ,కొంగ నాగేశ్వరరావు ,రోషన్ ,రాయి వెంకటరమణ ,సోమేశు ,పలివెల రాము, అర్జున్ పచ్చిపాల ,దుప్పి తూరు రాజు, వడ్డాది గిరిబాబు, కాసా శీను, వెంకీ చిన్ని, జగన్ ,కిరణ్ , నాగవరం శ్రీను తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తు న బాణాసంచా వెలిగించి పండుగ వాతావరణం నెలకొల్పారు.

# శ్రీ వెంకన్నను దర్శించుకున్న రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని దిబ్బ పాలెం గ్రామంలో కొండపై వెలిసిన శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రత్నాకర్ ఘనంగా స్వాగతం పలికి సాలువతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం పీలా శంకర్,మళ్ళ వెంకట్ రమణ,మళ్ళ అమ్మజమ్మ,పెంటకోట గోవింద్,మళ్ళ రమణ, అధిక సంఖ్యల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ నిరసన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఈ నెల 4న అన్నమయ్య జిల్లా రాయచోట్ లో వీరభద్రుని ఊరేగింపులో మసీదుకు చెందిన కొంతమంది హిందువులపై చేసిన దాడిని ఖండిస్తూ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం లో భాగంగా సోమవారం అనకాపల్లిలో విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు, విశ్వహిందూ పరిషత్ నూతన అధ్యక్షులు, డాక్టర్ డి.డి. నాయుడు , హిందూ దేవాలయ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొణతాల అప్పలరాజు , భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, ద్వారక రెడ్డి పరమేశ్వర రావు గారు, బజరంగ్ దళ్ అనిల్, దుర్గవాణి జిల్లా అధ్యక్షురాలు, శోభారాణి , హిందూ బంధువులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది, విశ్వహిందూ పరిషత్ నూతన అధ్యక్షులు డి. డి.నాయుడు మాట్లాడుతూ అక్కడ హిందువులపై జరిగిన దాడులు ఖండించకపోగా తిరిగి హిందువులపై కేసు పెట్టడం చాలా అన్యాయం అని ఆయన అన్నారు, ద్వారపురెడ్డి పరమేశ్వర్ , కొణతాల అప్పలరాజు మాట్లాడుతూ, మన%శీ% ఇండియాలో ఉన్నామా పాకిస్తాన్లో ఉన్నామా అర్థం కావడం లేదని ఇటువంటి అల్లరిమూకలకు అక్కడ ఉన్న ఎస్పై మద్దతు పలకడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు, గతంలో కూడా మసీదుకు చెందిన కొంతమంది వ్యక్తులు అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వాళ్లపై కూడా దౌర్జన్యం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి వారిపై పూర్తి విచారణ జరిపి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వారందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాళహస్తి , నాగబాబు , ప్రదీప్ , కాండ్రేగుల నారాయణరావు , ఆడారి రాజు, ఉడా రమేష్ , భక్త సాయిరాం , స్వరూప్ ,మల్ల కాళేశ్వరరావు, నూకి నాయుడు , తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



అరకులోయ, (విశాఖ సమాచారమ్):- అరకువేలి నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాచిపెంట చిన్నస్వామి మాట్లాతూ సావిత్రిబాయి పూలే కు మహాత్మ జ్యోతిరావు పూలే గారితో బాల్య వివాహము జరిగింది భారతదేశ మొట్టమొదటి మహిళ జాతీయ ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల స్త్రీ విద్యకు ముందుండి పోరాడిన మహిళ వీరనారి. పేద కార్మికులు నిర్మూలనకు కృషి ఆనాడు చదువుకు దూరం అవుతున్న విద్యార్థినుల పట్ల మహిళల పట్ల1848 పూణే లో ఒక పాఠశాలను నెలకొల్పి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారిణి గొప్ప మహనీయురాలు అని సావిత్రిబాయి పూలే ఆదర్శంగా మహిళలు యువత ముందుకు వచ్చి సామాజిక సేవలు చైతన్యవంతులుగా చైతన్య పరచాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వర రావు మండల అధ్యక్షుడు పాంగి గంగాధర్ డుంబ్రిగూడ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొర్రమితుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కనూరి ప్రవీణ్ తెడబరికి రాంబాబు దండకారణ్య యోచన సమితి జిల్లా ఉపాధ్యక్షులు కోర్ర ప్రసన్న కుమార్ కొర్ర సద్దు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లలితా ఫెర్రో యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి



అచ్చుతాపురం, (విశాఖ సమాచారమ్):- ఎస్ ఈ జెడ్ పరిధిలో గల రాజరాజేశ్వరి లలిత త్రిపుర సుందరి ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఏటువంటి అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా యాజమాన్యం మూసివేసింది. కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, ముఠా కార్మికులకు ఇవ్వవలసిన బకాయి వేతనాలు ఫిబ్రవరి 28 నాటికి ఇస్తామని హామీ ఇచ్చారు. నేటికీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పరిశ్రమలో ఉన్న ఉత్పత్తి మెటీరియల్ ను పరిశ్రమ యాజమాన్యం దొంగచాటుగా తరలిస్తుంది అని, దీనిని నిరసిస్తూ సోమవారం లలిత ఫెరోటెక్ పరిశ్రమ వద్ద ఆందోళన చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ జనవరి 23వ తేదీన కరెంట్ బిల్లు కట్టలేదని ఈ పి డి సి ఎల్ కరెంటు నిలుపుదల చేశారు,అప్పటినుండి కార్మికులు కంపెనీ తెరుస్తారు,జీతాలు వేస్తారు అనే ఆశతో ఉన్నారు. యాజమాన్యం కార్మికులకు చట్ట ప్రకారం రావాల్సిన బకాయి వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు, ఇప్పుడు యాజమాన్యం నాకు సంబంధం లేదు అని చెబుతున్నారు అని, ఇది అత్యంత దుర్మార్గం అని, కార్మికులకు ఇవ్వాల్సిన బకాయి జీతాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం, లేబర్ అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లలితా ఫెరో కార్మికులు పాల్గొన్నారు.

# పక్కాగా భూముల రీసర్వే ప్రక్రియ



పాడేరు, (విశాఖ సమాచారమ్):- పక్కాగా భూముల రీసర్వే ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ మండల సర్వేయర్లు, సర్వే డిప్యూటీ తాహశీల్దారులు, గ్రామ సర్వేయర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి భూ సరిహద్దులను సక్రమంగా గుర్తించాలని చెప్పారు. సర్వే చేయడానికి వసూళ్లకు పాల్పడితే సంబంధిత సిబ్బంది పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 22 ఎ ప్రకారం భూము రిజిస్ట్రేషన్ కు ఫారం కె, ఫారం ఎల్ లను అన్లైన్ చేస్తామని పేర్కొన్నారు. సర్వే నిర్వహిస్తున్నట్లు ముందుగానే ఆయా గ్రామాలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. భూముల సర్వేపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు.జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వేను ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పాడేరు రెవెన్యూ డివిజన్లో మండలానికి రెండు గ్రామాలను పైలట్ గ్రామాలుగా తీసుకుని సర్వే చేస్తున్నామన్నారు. పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 375 గ్రామాల్లో సర్వే పూర్తి చేసారని రికార్డు వర్కు పూర్తి చేయాల్సి ఉందన్నారు. విలేజ్ సర్వేయర్ల లాగిన్లో 89, వి ఆర్ ఓల లాగిన్ లో 141, డిప్యూటీ తాహశీల్దార్లు లాగిన్ లో 15, తాహశీల్దార్లు లాగిన్ లో 78 పెండింగ్లో ఉన్నాయన్నారు. గ్రామ సభలు నిర్వహించి 13 నోటిఫికేషన్ జారీ చేయాలని అన్నారు. భూ రికార్డుల క్రమబద్ధీకరణ, వెక్టరైజేషన్ త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. అవసరమైన చోట మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సర్వే పూర్తి చేయక పోతే గ్రామ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు సర్వే చేయడం సర్వే చేయడానికి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని ఆగ్రామంలో ఎవరు సర్వే చేసారో విచారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోపాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, 11 మండలాల మండల సర్వేయర్లు, సర్వే డిప్యూటీ తాహశీల్దారులు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గుర్తు తెలియని మృతదేహం



చోడవరం, (విశాఖ సమాచారమ్):- స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం పోలీసులు కనుగొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్గేట్ వద్ద నల్ల ప్యాంటు నలుపు రంగు, నిలువు గీతలు గల ఫుల్ హ్యాండ్ షర్ట్ ను ధరించిన సుమారు 50 సంవత్సరాలు వయస్సు కలిగిన పురుషుని మృతదేహం పడి ఉండటం పోలీసులు గమనించారు. అయితే ఇంతవరకూ మృతదేహం కోసం ఎవరూ రాలేదు. దీంతో పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ మృతదేహం ఆచూకీని తెలిసినవారు స్థానిక పోలీసులకు 949295255, 8142936937 నంబర్లకు ఫోన్ చేసి లేదా స్వయంగా కలిసి అయిన తెలియజేయాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు కోరారు.

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):- పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం పెద్ద బొడ్డేపల్లి లోని క్యాంప్ కార్యాలయం వద్ద యువత పోరు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మార్చి 12వ తేదీన అనకాపల్లి జిల్లా కేంద్రంలో యువత మరియు విద్యార్థి నాయకులతో కలిసి తలపెట్టిన యువత పోరు పోస్టర్ ను నాయకుల తోటి ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత విద్యార్థిని విద్యార్థులు మరియు వైయస్సార్ పార్టీ శ్రేణులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చోడవరంలో ప్రజా చైతన్య యాత్ర



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లా చోడవరంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పర్యటించారు.

సహకార షుగర్ ఫాక్టరీలో రైతులకు, కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు, ఫ్యాక్టరీ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాయుడు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- విశ్వహిందూ పరిషత్ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా అనకాపల్లికి చెందిన ప్రముఖ వైద్యులు దొడ్డి దొరమ్మ నాయుడు ( డిడి నాయుడు) ఈనెల 8 .9. తేదీలలో తాడేపల్లిగూడెం వీరంపాలెంలో. జరిగిన ప్రాంత సమావేశాలలో. అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా. డాక్టర్ డి డి నాయుడు నియమితులయ్యారు.. జిల్లా కార్యదర్శిగా శ్రీ ఆరవెల్లి సాయి ప్రదీప్ . సహ కార్యదర్శిగా. పూజ్యం వెంకట నాగబాబు . జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రాపేటి రామకొండ రావు . బాధ్యతలు తీసుకోవడం జరిగింది.

# ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- కార్మికుల భద్రతకు ప్రభుత్వమే కాదు యాజమాన్యం కూడా బాధ్యత వహించి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక,కర్మాగార బాయిలర్ మరియు వైద్య భీమా సర్వీసుల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా కార్మిక, కర్మాగార బాయిలర్ మరియు వైద్య భీమా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్ టి ఆర్ స్టేడియం వద్ద నుండి స్టేడియం నుండి పెంటకోట కన్వెషన్ సెంటర్ వరకు భద్రత పై అవగాహన ర్యాలీ ని రాష్ట్ర కార్మిక, కర్మాగార శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాలులో నిర్వహించిన 54 వ జాతీయ భద్రతా వారోత్సవాలు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమన్ని ప్రారంభించారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు.

అనకాపల్లి జిల్లాలో 884 పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో 205 ప్రమాదకరమైన కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమలు ఉన్నాయని, ఈ పరిశ్రమలన్నింటిలో దాదాపు 1,28,000 మంది కార్మికులు పనిచేయుచున్నారని తెలిపారు. ఈ సంఖ్యకు దాదాపు నాలుగు నుంచి ఐదు రెట్లు పరోక్షంగా ఉపాధి పొందే వారు ఉన్నారని, దీనివలన అనకాపల్లి పారిశ్రామిక కేంద్రంగా ఉండడంతో పాటు ప్రమాదాలకు కూడా కేంద్రంగా మారిందని, అందుకే 54వ భద్రత వారోత్సవాలను అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ వారోత్సవాలలో కార్మికులే కాకుండా సామాన్య ప్రజానీకం కూడా భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. విద్యార్థులందరికీ కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు.54వ జాతీయ భద్రత వారోత్సవా లు "సేఫ్టీ అండ్ వెల్ బీయింగ్ కృషియల్ ఫర్ వికసిత్ భారత్ 2047 " అనే నినాదం తో ప్రారంభించడం జరిగిందని అంటే కార్మికులు భద్రంగా ఉంటేనే రాష్ట్రం భద్రంగా ఉంటుంది. కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుంది అనే స్పష్టమైన సందేశం ఇందులో ఇమిడి ఉందన్నారు. ఈ కలను నిజం చేసే బాధ్యత యాజమాన్యాల పైన కార్మికుల పైన మరియు అధికారులందరి పైన ఉందని, ముఖ్యంగా ప్రభుత్వం కొన్ని కీలక బాధ్యతలు తీసుకుంటుందని, అందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి సలహాలు ఇవ్వడానికి వసుధ మిశ్రా గారి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆ కమిటీ రిపోర్ట్ ఒక నెలలో వస్తుందని, నివేదిక వచ్చాక ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికుల భద్రతకు ప్రభుత్వమే కాదు యాజమాన్యం కూడా బాధ్యత వహించి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్మికుల భద్రతకు ప్రతిజ్ఞ ఎంతో అవసరమని యాజమాన్యాలు ప్రతిరోజు కార్మికులతో భద్రత ప్రతిజ్ఞ చేయించాలన్నారు. పరిశ్రమలలో వారు చేపట్టే కార్యకలాపాలు, కార్యక్రమాలపై అవగాహన, శిక్షణ తరగతులు యాజమాన్యం కల్పించాలన్నారు. పరిశ్రమలలో కార్మికులు సేఫ్టీ కిట్స్ వేసుకొని పనిచేయాలన్నారు. యాజమాన్యాలు, కార్మికులు, ప్రభుత్వ యంత్రాంగము అందరూ కలిసి జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే పని చేయాలని తెలిపారు. కార్మిక, శ్రామిక వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని మంత్రి తెలిపారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత నుంచి కర్మాగారాలపై ఎక్కువ దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలపై కార్మికులకు మాక్ డ్రిల్ నిర్వహించి భద్రత పై శిక్షణ ఇవ్వాలన్నారు. ఎంత ఎక్కువ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే అంత మంచిదని, ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. యలమంచిలి శాసన సభ్యులు సుందరాపు విజయ్ కుమార్ మాట్లాడుతూ యాజమాన్యం, కార్మికులు సంయుక్త కృషితో జీరో యాక్సిడెంట్ కు కృషి చేయాలన్నారు. ప్రతి కార్మికునికి భీమా సహాయం అందాలంటే ఆయా పథకాలలో నమోదు కావలసి ఉందన్నారు. కార్మికులు వారికి దగ్గరలో గల కార్మిక శాఖ అధికారులను సంప్రదించి బీమా పథకాలపై అవగాహన కల్పించుకోవాలని, కార్మిక శాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు కార్మికులకు భద్రత, బీమా అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ మంత్రి చేతులు మీదుగా ప్రశంసాపత్రాలు, మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కర్మాగార శాఖ డైరెక్టర్ చంద్ర శేఖర్ మూర్తి, కర్మాగార సంయుక్త ముఖ్య తనిఖీ అధికారి జె.శివ శంకర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జి ఎం నాగ రాజరావు, పాల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ ముకుందరావు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, నేవీ, ఫైర్ సర్వీసెస్,హెచ్. పి. సి. ఎల్., బృందాలు మరియు ఎన్ టి పి సి, హెటరో ఫార్మా కంపెనీ అచ్చుతాపురం, పరవాడ కర్మాగారల కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చోడవరం కోర్టులో మహిళా దినోత్సవం



చోడవరం, (విశాఖ సమాచారమ్):- చోడవరం కోర్టుల సముదాయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కే రత్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళల హక్కులు చట్టాల గురించి సమాజంలో వారి పాత్ర వంటి పలు విషయాలపై మాట్లాడారు. అలాగే సీనియర్ సివిల్ జడ్జి కే గౌరీ శంకర్, ఫస్ట్ ఏటీఎం ఏ రమేష్, చోడవరం సిఐ పి అప్పలరాజు, చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే డేవిడ్ సెక్రటరీ గొర్లి కృష్ణవేణి తదితరులు పాల్గొని మహిళ దినోత్సవ ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ పైకప్పు పునరుద్ధరణ సక్సెస్



**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పైకప్పునకు నిర్వహించిన పునరుద్ధరణ పనులు సంప్రదాయ పద్ధతుల్లో విజయవంతంగా పూర్తయ్యాయి. 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పునరుద్ధరణ పనులను చేపట్టారు. ప్రత్యేకంగా వర్షపు నీటి లీకేజీని నివారించేందుకు ప్రాచీన, పర్యావరణహిత పద్ధతులలో పనులను చేపట్టారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విజ్ఞప్తి మేరకు పూణే వి.హెచ్ గ్రూప్ అధినేత బి.వెంకటేశ్వరరావు రూ.5 కోట్ల వ్యయంతో ఈ పనులను చేపట్టారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఆలయ దైవ సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించిందని, సుమారు 500 సంవత్సరాలు మన్నిక ఉంటుందని ఎంపీ తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి భక్తుల తరఫున శ్రీ బి.వెంకటేశ్వరరావు గారికి, వారి బృందానికి తిరుపతి ఎంపీ గురుమూర్తి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ మహత్తర కార్యానికి మద్దతు అందించిన ఎపిగ్రఫీ డైరెక్టర్ డా.కె. మునిరత్నం రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణ హోం శాఖ మంత్రి గా విజయశాంతి ?



తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో పోరాడిన వ్యక్తులలో కేసీఆర్ తర్వాత మరో వ్యక్తి విజయశాంతి. టిఆర్ఎస్‌లో న్యాయం జరగలేదని బిజెపికి వెళ్లారు. బిజెపి రాజకీయాల నచ్చక కాంగ్రెస్ లోకి వచ్చారు. కాంగ్రెసులో సరైన ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారు.ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. సినిమాలలో పోలీస్ పాత్రలలో ఒదిగిపోయారు. నిజ జీవితంలో హోం శాఖ మంత్రి అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం క్యాబినెట్ విస్తరణ జరగనుంది. హోం శాఖ మంత్రిగా విజయశాంతికి అవకాశం కల్పిస్తారని టాక్.

## శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న దాడి రత్నాకర్



**కసింకోట, (విశాఖ సమాచారమ్):-** ఏకాదశి పర్వదినం సందర్భంగా అనకాపల్లి విజయరామరాజుపేట లో నిర్వహించిన శ్రీ అలవేలుమంగ, పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భీమర శెట్టి శ్రీనివాసరావు (సిల్క్ భవాని) దాడి రత్నాకర్ కి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు, తదితరులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఇన్విజిలేటర్ మృతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ జిల్లా భీమిలి మండలం రేఖ వాణీ పాలెం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న డి మాధవరావు(55) ఇంట ర్మీడియట్ పరీక్షలు నేపథ్యంలో ఆయనను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇన్విజిలేటర్ గా నియమించారు ఈ క్రమంలో ఆయన సోమవారం ఉదయం 8 గంటలకు ఇంటర్మీడియట్ పరీక్షల ఇన్విజిలేష న్ కు వెళ్లారు అక్కడ ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కింద పడ్డారు. వెంటనే సిబ్బంది అంబులెన్స్ లో ఆయనను ఎన్నారై ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఆయన మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారు.

# ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధిపై పార్లమెంట్‌లో ఎంపీ ప్రస్తావన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** కేంద్ర బడ్జెట్ పై చర్చ కోసం పార్లమెంట్ రెండో విడత సమావేశాల్లో భాగంగా సోమవారం సభ మళ్లీ మొదలైన నేపథ్యంలో ప్రశ్నోత్తరాల సమయంలో మొట్టమొదటి ప్రశ్నగా పీఎం శ్రీ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా పాఠశాలలు గురించి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పలు వివరాలు తెలియ జేయాలని కేంద్ర విద్యా శాఖను మంత్రిత్వ శాఖను కోరారు.ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ(ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో పీఎం శ్రీ పథకంలో భాగంగా అనకాపల్లి జిల్లాలో పాఠశాలకు సంబంధించి పలు అంశాలను పార్లమెంట్లో ప్రస్తావించారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా పీఎం శ్రీ(ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) పథకం కింద 35 పాఠశాలలను ఎంపిక చేసినందుకుగాను ప్రధాని నరేంద్ర మోడీ కి కేంద్ర విద్యా శాఖ మంత్రి కి ప్రత్యేకంగా అనకాపల్లి జిల్లా ప్రజల తరఫున ఎంపీ సీఎం రమేష్ ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 82 పాఠశాలలకు గాను మొదటి ఫేసులో 31 పాఠశాలలు రెండవ ఫేస్ లో 51 పాఠశాలలు కొరకు రికమెండ్ చేయగా కానీ మంత్రిత్వ శాఖ 35 పాఠశాలలకు మాత్రమే అనుమతులు ఇచ్చిందని మొదటిది దశలో 24 మరియు రెండవ దశలో 11 పాఠశాలలు ఉన్నాయి అని పీఎం శ్రీ పథకం కింద జిల్లాలో మిగిలిన 47 పాఠశాలల అనుమతుల కొరకు వివరాల కోరగ కొరకు కేంద్ర విద్యా శాఖ మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద అనకాపల్లి జిల్లా కు సంబందించి 35 పాఠశాలలకు అనుమతులు రాగా మిగిలిన పాఠశాలల ఎంపిక పారదర్శక ఛాలెంజ్ మెథడ్ ద్వారా జరుగుతుంది అని ఎం.పీ సీఎం రమేష్ విజ్ఞప్తి మేరకు త్వరలోనే ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం ఎంపీ సీ.ఎం రమేష్ పీఎం శ్రీ పథకం ద్వారా ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోసం టెక్నీషియన్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయం కొరకు సామాగ్రి మరియు తరగతి గదిలో కావలసిన అనేక మౌలిక సదుపాయాల గురించి పి ఎమ్ శ్రీ పథకం ద్వారా పాఠశాలలో అన్ని సదుపాయాలు రానున్న మూడు నాలుగు సంవత్సరాల కాలం పాటు కొనసాగింపు కొరకు పూర్తి వివరాల కోరగా దానికి అనుగుణంగా కేంద్ర మంత్రి జయంత్ చౌదరి స్పందిస్తూ అనకాపల్లి జిల్లాలో ఉన్న 35 పీఎం శ్రీ పాఠశాలలో కావలసిన ల్యాబ్ లు మరియు ఇతర సౌకర్య సదుపాయాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నివేదిక ఆధారంగా కచ్చితంగా చేయనున్నట్లు తెలియజేశారు.

# పీజీఆర్ఎస్ అర్జీలపై తక్షణ చర్యలు

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):** అర్జీదారునికి సరియైన సరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస. సుబ్బలక్ష్మి, హౌసింగు ప్రాజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టరు శాఖలవారీగా పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగు అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ రోజు వచ్చిన అర్జీలు వచ్చే వారం నాటికి పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అధికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. పరిష్కరించ గలగిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని అర్జీలగూర్చి అందుకు గల కారణాలు ధరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన ధరఖాస్తులను వెంటనే వారికి పంపించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ వి ఆర్ ఎస్ లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో 440 అర్జీలు వచ్చాయి అని తెలిపారు.

# విశాఖ పోర్ట్ ట్రస్ట్‌కు డ్రెడ్జింగ్ సబ్సిడీ

## క్రూయిజ్ టెర్మినల్‌లో ఈ-వీసా సౌకర్యం - కేంద్రానికి ఎంపీ శ్రీభరత్ వినతి



**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):-** దేశ సముద్ర వాణిజ్య రంగం బలోపేతానికి అవసరమైన మార్పులకు పునరుద్ధరణగా, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పార్లమెంట్‌లో "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్లు, 2024" గురించి ప్రస్తావించారు. మారుతున్న అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులకు తగిన పటిష్టమైన చట్టపరమైన ఆధారం అందించడంలో ఈ బిల్లు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన నౌకాశ్రయాల్లో సరుకు రవాణా సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం, ప్రపంచంలో టాప్ 100 పోర్టుల్లో తొమ్మిది భారతీయ పోర్టులు చోటు దక్కించుకోవడం, తిప్పి పంపే సమయాన్ని గణనీయంగా తగ్గించడం వంటి ఎన్డీఏ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో సాధించిన విజయాలను ఆయన గుర్తుచేశారు.

దేశ వాణిజ్య రంగంలో షిప్పింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తున్నందున, దీనిని మరింత అభివృద్ధి చేసేందుకు ఎంపీ శ్రీభరత్ కీలక సూచనలు చేశారు.

రవాణా ఖర్చులు పెరుగుతున్నాయన్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రవాణా వ్యయాలు తగ్గితే వ్యాపార పోటీతత్వం మెరుగుపడుతుందని తెలిపారు. భారతదేశ అంతర్జాతీయ సరుకు రవాణాలో దాదాపు 95% విదేశీ నౌకలపైనే ఆధారపడుతున్నదని, ఈ పరిస్థితిని మార్చేందుకు భారీ మదర్ షిప్స్ నిర్మాణానికి అవసరమైన షిప్‌బిల్డింగ్ క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.

భారీ నౌకలకు 18 మీటర్ల డ్రాఫ్ట్ అవసరమని, కానీ భారత పోర్టుల్లో ఎక్కువగా 14-16 మీటర్ల లోతు మాత్రమే ఉందని వివరించారు. ఇతర దేశాల లాంటి విధానాన్ని అనుసరించి, ప్రధాన నౌకాశ్రయాలకు, ముఖ్యంగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ కు డ్రెడ్జింగ్ సబ్సిడీ ఇవ్వాలని ఆయన సూచించారు. డ్రెడ్జింగ్ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తే, భారీ నౌకలను ఆకర్షించి, ట్రాన్షిప్‌మెంట్ హబ్‌లుగా అభివృద్ధి చేయవచ్చని చెప్పారు.

**విశాఖలో ఈ-వీసా సౌకర్యం అవసరం**

రూ.100 కోట్లతో అభివృద్ధి చేసిన విశాఖ క్రూయిజ్ టెర్మినల్‌కు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం ఇతర ప్రధాన పోర్టుల్లో లభ్యమవుతున్న ఈ-వీసా సదుపాయం విశాఖ పోర్టులో లేకపోవడం ఇబ్బందిగా మారిందని, సంబంధిత మంత్రిత్వశాఖతో సమన్వయం చేసి ఈ-వీసా సౌకర్యం అందుబాటులోకి తేవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వంతో సహకరించి సముద్ర వాణిజ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. 975 కిమీ తీరరేఖ, 14 సూక్ష్మ/పెద్ద పోర్టులు ఉన్న రాష్ట్రం సముద్ర వాణిజ్యంలో అపారమైన అవకాశాలను కలిగి ఉందని ఆయన వివరించారు. ఏపీలో ఉన్న మారి టైం విధానం వలన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ సముద్ర వాణిజ్యంలో కీలక కేంద్రముగా మార్చడమే లక్ష్యంగా ఉందని ఎంపీ అభిప్రాయపడ్డారు.

"భారత వాణిజ్య భవిష్యత్తు మన సముద్ర వాణిజ్య సామర్థ్యాలపై ఆధారపడి ఉంది. రవాణా వ్యయాలను తగ్గించడం, షిప్‌బిల్డింగ్‌ను అభివృద్ధి చేయడం, పోర్ట్ మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా మన దేశాన్ని గ్లోబల్ షిప్పింగ్ హబ్‌గా తయారుచేయవచ్చు" అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకోరాదు



**కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** 14 సంవత్సరముల లోపు బాలబాలికలను ఏ వృత్తిలోనూ నియమించుకో రాదని అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ తెలిపారు మండల కేంద్రం కే కోటపాడు లో సోమవారం ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారుతో కలిసి పలు దుకాణాలను బేకరీలను షాపులను తనిఖీలు నిర్వహించారు. ప్రమాదకరమైన పనుల్లో 18 సంవత్సరములు లోపు వ్యక్తులను పనిలో పెట్టుకో రాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సీడ్స్ సంస్థ తరఫున చిన్నారావు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫ్యూచర్స్ నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపర్లు ఆఖర్లో అమ్మకాలకు దిగారు. దీంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ 700 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 22,500 దిగువకు చేరింది. ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు సూచీలకు దన్నుగా నిలవగా.. ఎల్‌అండ్‌టీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలను దిగువకు లాగాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

సెన్సెక్స్ ఉదయం 74,474.98 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,332.58) లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కదలాడింది. ఇంట్రాడేలో 74,741.25 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 74,022.24 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 217.41 పాయింట్ల నష్టంతో 74,115.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 77.55 పాయింట్ల నష్టంతో 22,474.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 38 క్షీణించి 87.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, ఎల్‌అండ్‌టీ, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.51 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2914 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## మంచినీటి సమస్య పరిష్కరించాలి



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని శంకరం పంచాయతీలో శివారు గిరిజన గ్రామం గొప్పూరు నీటి సమస్య పరిష్కరించాలని నిరసన. మండలంలోని శంకరం పంచాయతీకి సంబంధించి గొప్పూరు, తాడివలస గిరిజన గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని సోమవారం ఖాళీ బిందెలు తలపై పెట్టుకొని మోకళ్ళు పై కూర్చుని నిరసన తెలిపారు వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడారు. మంచి నీటి కష్టాలు తప్పడం లేదని ఇది వరకు ఇంటింటికోలాయి ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా నీరు అందించడం జరిగిందన్నారు, ఇంటింటి కొళాయిలు ఇచ్చినప్పటినుండి గొప్పూరు గ్రామానికి, తాడివలస గ్రామానికి మంచినీరు రెండు రోజులు మించి నీరు రాలేదన్నారు. తరువాత మోటార్ ఆగిపోవడం, నీరు రావడం లేదని మోటారు పని చేయక పోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గొప్పూరు తాడివలస గ్రామాలకు మంచినీరు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ,సోలం మంగ,సోలం వరలక్ష్మి, సొలం రాము, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీకి ఆన్లైన్ లో ఉచిత శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేయబోయే మెగా డి.ఎస్.సి. పరీక్షకు కు హాజరు అయ్యే అభ్యర్థులకు ఆన్లైన్ లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కె. రాజేశ్వరి తెలిపారు. అనకాపల్లి జిల్లాకు చెందిన అర్హత కలిగిన మరియు ఆసక్తిగల బి.సి. మరియు ఇ.డబ్ల్యూ.ఎస్.(ఈ బి సి) కేటగిరీలకు చెందిన అభ్యర్థులు మార్చి 10 వ తేది అనగా నేటి నుండి ఆన్లైన్ లో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అనకాపల్లి జిల్లాకు సంబందించిన టి ఇ టి అర్హత సాధించిన అభ్యర్థులు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని,పూరించిన దరఖాస్తుకు కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించినందుకు రుజువు వంటి అవసరమైన ఎన్ క్లోజర్లతో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి, అనకాపల్లి వారికి సమర్పించాలన్నారు.పూర్తి చేసిన దరఖాస్తులు,

జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి, 10-06-31/7,

రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజ్ స్ట్రీట్,అనకాపల్లి, అనకాపల్లి జిల్లా చిరునామా లో అందజేయాలన్నారు.

ఇతర వివరములకు 9885845743, 8247036596 లలో సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

# ఐపీఎల్‌లో పొగాకు, మద్యం ప్రకటనలు వద్దు : కేంద్రం ఆదేశం




**దిల్లీ:** మరికొన్ని రోజుల్లో ఫ్రాంచైజీ క్రికెట్ క్రీడా సంబరం ఐపీఎల్ ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో కేంద్రం నుంచి కీలక ఆదేశాలు వెలువడ్డాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ( ఐపీఎల్ - 2025)లో పొగాకు, మద్యం ప్రకటనలను నిషేధించాలని కేంద్రం ఆదేశించింది. ఈమేరకు ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ లేఖ రాసింది. మార్చి 22 నుంచి ఈ లీగ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. "భారత యువతకు ఆదర్శంగా ఉండే క్రికెట్ ఆటగాళ్లకు ఏ రకమైన పొగాకు లేక మద్యం ప్రకటనలతో సంబంధం ఉండకూడదు. ఐపీఎల్, సంబంధిత కార్యక్రమాలు జరిగే స్టేడియం ప్రాంగణాలు, జాతీయ మీడియాలో ప్రసారమయ్యే సెషన్‌ల సమయంలో పొగాకు, మద్యం ప్రకటనలు ఇవ్వొద్దు. అమ్మకాలపై కూడా నిషేధం ఉంది. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి" అని కేంద్రం ఆదేశించింది.

మార్చి 22 నుంచి మే 25 వరకు ఐపీఎల్ 2025 సీజన్ అలరించనుంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది. మార్చి 23న ఉప్పల్ వేదికగా హైదరాబాద్ - రాజస్థాన్ జట్ల మధ్య పోరు ఉండనుంది. ఈ సమయంలో క్రికెట్ అభిమానులు టీవీలు, మొబైళ్లను వదలరు. దాంతో ఐపీఎల్‌పై అడ్వర్టైజర్లు ఎక్కువ దృష్టిపెడుతుంటారు. ఈనేపథ్యంలోనే కేంద్రం నుంచి స్పందన వచ్చింది.

"ప్రతి ఏడాది భారత్‌లో సంభవిస్తోన్న 70 శాతం మరణాలకు దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, ఊపిరితిత్తుల సంబధిత వ్యాధులు, హైపర్‌టెన్షన్, మధుమేహం కారణమవుతున్నాయి. పొగాకు, ఆల్కహాల్ వాడకం ఈ దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తున్నాయి. పొగాకు సంబంధిత మరణాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది" అని కేంద్రం పేర్కొంది.

# సిరియాలో ప్రతీకార హత్యలు

## ఎక్కడ చూసినా శవాలే!



**సిరియా, (విశాఖ సమాచారమ్):-** సిరియాలో అసద్ వర్గంపై దాడులు తీవ్రతరమయ్యాయి. వీధుల్లో మృతదేహాలు పడి ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. సిరియాలో అంతర్యుద్ధం తీవ్ర స్థాయిలో జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు చోటుచేసుకొన్నాయి. చాలా ప్రాంతాల్లోని మైనార్టీలైన అలావైట్లను అణచివేసే దిశగా ఈ దాడులు జరుగుతున్నాయి. గురువారం అసద్ మద్దతుదారులపై హెచ్‌టీఎస్ ప్రభుత్వానికి అనుకూల సాయుధులు దాడులు చేయడంతో ఘర్షణలు మొదలయ్యాయి.

ఈక్రమంలో అసద్ మద్దతుదారులను వెతికి మరీ చంపుతున్నట్లు ఓ బాధితుడు వెల్లడించాడు. వీధుల్లో శవాలు పడి ఉన్నాయని.. మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బనియాస్ అనే ప్రాంతంలో రోహిబ్ కమెల్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి బాత్రూమ్‌లో దాక్కొని ప్రాణాలు కాపాడుకొన్నాడు. ఈ విషయాన్ని అతడే ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాడు. "మా పొరుగు వారిపై సాయుధ మిలిటెంట్లు దాడులు చేస్తుండటంతో.. మేము లైట్లు ఆర్పేసి.. దాక్కొన్నాము. వీధుల్లో మృతదేహాలున్నాయి. ఈ పిల్లలు ఏం తప్పు చేశారు. అసద్ పాలన అంతం కావడానికి వీరు కూడా మద్దతు పలికారు" అని కమెల్ వెల్లడించాడు. ఇక సమీర్ హైదర్ అనే బాధితుడు మాట్లాడుతూ తన ఇంటిలోకి సాయుధులు చొచ్చుకొచ్చి తన ఇద్దరు సోదరులు, అల్లుడిని హత్య చేసినట్లు వెల్లడించాడు. వాస్తవానికి అతడు అలావైట్ వర్గానికి చెందినా.. సుదీర్ఘకాలంగా అసద్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాడు. దాదాపు పదేళ్లు జైల్లో గడిపాడు.

ఇక రేవు నగరమైన లటాకియాలో పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ ప్రభుత్వ సాంస్కృతిక కేంద్రం అధిపతి యాసిర్ సబౌహ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతడి ఇంటి ఎదుటే మృతదేహాన్ని పడేశారు. ఈ తీర ప్రాంత నగరంలో అలావైట్లు అత్యధికంగా ఉంటారు. ప్రస్తుతం అక్కడే అత్యధిక హింస చోటుచేసుకుంటోంది. మొత్తంగా మార్చి 6 నుంచి ఈ హింసలో 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది.

మరోవైపు దేశంలో తాజాగా చెలరేగిన హింసపై దర్యాప్తు చేస్తామని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్‌షారా ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అదే సమయంలో అసద్ వర్గానికి చెందినవారు, విదేశీ శక్తుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ప్రస్తుతం తాము సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నామన్నారు. సరికొత్త ముప్పును తాము ఎదుర్కొంటున్నామన్నారు. తమ దేశాన్ని అంతర్యుద్ధం దిశగా లాగుతున్నారన్నారు.

సిరియాలో అలావైట్లు మతపరమైన మైనారిటీలు.. దేశ జనాభాలో వారు 12శాతం ఉంటారు. వారి మూలాలు షియా ముస్లింలలో ఉన్నాయి. అయితే వారి విశ్వాసాలు, పద్ధతులు భిన్నంగా ఉంటాయి. చారిత్రకంగా చూస్తే అలావైట్లు.. సిరియా తీర ప్రాంతంలో ఉంటారు. అదీ లటాకియా, టార్టస్‌లలో అధికంగా ఉంటారు. సిరియాను ఐదు దశాబ్దాలపాటు పాలించిన అసద్ కుటుంబం అలావైట్ల వర్గానికి చెందినదే. గత డిసెంబరు వరకు వారిదే ఆధిపత్యం. అసద్ పాలనలో అలావైట్లు కీలక స్థానాల్లో కొనసాగారు. సైన్యంలో, ప్రభుత్వంలో వారిదే పైచేయి.

# అరకులోయలో మంచి నీటి కొరత



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రా ఊటీ అరకులోయలో వారం రోజుల నుండి త్రాగునీరు సరఫరా లేక ప్రజల గొంతుండుతోందని తక్షణమే ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీ అధికారులు స్పందించి మంచి నీరు అందించాలని సరభగుడ హౌసింగ్ కాలనీ గ్రామస్థులతో కలిసి మరమత్తుకు గురైన బోరింగ్ కుళాయి వద్ద ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ పెదలబుడు పంచాయితీ అరకులోయ పట్టణంతో పాటు సరభగుడ, జడ్పీకొలాని, సీకొలాని, బి కొలాని, రెంటల్ కోలాని, కొండవీధి, ఆదివాసీ కోలాని సరభగుడ హౌసింగ్ కోలాని, ఆసుపత్రి కోలాని తదితర ప్రాంతాల్లో వారం రోజుల నుండి మంచి నీరు సరఫరా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సమస్యను తీర్చాలని వేసవి ప్రారంభంలోనే మంచినీటి సమస్య తలెత్తితే ఇకముందు నీటి సమస్య ఏ స్థాయిలో ఉండాబోతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీ అధికారులు మరమ్మతుల పేరుతో లక్షలు రూపాయలు ఖర్చు చేస్తున్నారని శాశ్వత పరిష్కారం చేయడం లేదని ఇకనైనా ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకుని అరకులోయ పట్టణంతో పాటు గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సరభగుడ హౌసింగ్ కొలని గ్రామస్తులు మాదాల కాసులమ్మ కొర్రా రాజేశ్వరి పి మణి కిల్లో కుమారి మల్లేశ్వరి కిల్లో రాజు అజయ్ కొర్రా వెంకటరావు మాదాల నినిబుడ్డీ బురిడి డొమిని వంతాల విజయ్ రాజు పాల్గొన్నారు.

# తుపాకీ గురిపెట్టి రూ.25 కోట్ల విలువైన నగల చోరీ



పట్నా: బంగారు ఆభరణాల షోరూంలో చోరీ జరిగింది. కొందరు దుండగులు సిబ్బందిపై తుపాకీ గురిపెట్టి నగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన బిహార్‌లో చోటు చేసుకొంది. దాదాపు రూ.25 కోట్ల విలువైన ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆరాలో ఉన్న షోరూమ్‌ను రోజూలాగే సోమవారం ఉదయం 10 గంటలకు తెరిచారు. కాసేపటికే ఎనిమిది, తొమ్మిది మంది దుండగులు తుపాకులతో లోనికి ప్రవేశించారు. వారిలో పలువురు ముఖాలకు హెల్మెట్, మంకీ క్యాప్‌లు ధరించారు. సెక్యూరిటీ వద్ద ఉన్న తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్దనున్న ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి షోరూంలోని నగలను అపహరించారు. సిబ్బందిలో ఒకరిపై దాడి చేశారు. ఈ దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యాయి. అనంతరం పోలీసులకు సమాచారం అందడంతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. వారిని వెంబడిస్తూ వెళ్లిన పోలీసులు నిందితులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులకు గాయాలయ్యాయి. "ఆభరణాలే కాకుండా నగదుతో నిందితులు పరారయ్యారు. ఎంత డబ్బు కాజేశారో తెలియాల్సి ఉంది" అని షోరూం మేనేజర్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కఠిన సవాళ్లను దీటుగా ఎదుర్కొంటా : హార్దిక్ పాండ్య




**ఇంటర్నెట్ డెస్క్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ కైవసం చేసుకోవడంలో హార్దిక్ పాండ్య కీలకపాత్ర పోషించాడు. జస్ప్రిత్ బుమ్రా గాయంతో టీమ్‌కు దూరమైన వేళ మహమ్మద్ షమీతో కలిసి కొత్తబంతిని పాండ్య పంచుకున్నాడు. అయిదు మ్యాచుల్లో 24.3 ఓవర్లు బౌలింగ్ వేసి నాలుగు వికెట్లు నేలకూల్చాడు. మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బాబర్ ఆజమ్‌ను హార్దిక్ ఫెవిలియన్ బాట పట్టించాడు. అటు బ్యాటింగ్‌లోనూ 24.75 యావరేజ్‌తో కీలకమైన 99 పరుగులు చేశాడు. సవాళ్లు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కోవడమే కానీ, పారిపోవడం తనకు తెలీదన్నాడు ఈ ఆల్‌రౌండర్. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన అనంతరం పాండ్య ఈ వ్యాఖ్యలు చేశాడు.

'ఈ సంవత్సరం ఎంతో నేర్చుకున్నా. ఎన్నో సవాళ్లను దీటుగా ఎదుర్కొన్నా. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు పారిపోవడం నా మనస్తత్వం కాదు. కఠిన సవాళ్లు ఎదురైనప్పుడు వాటిపై మనం పిడిగుద్దులు విసరాలి. యుద్ధక్షేత్రంలో ఆఖరి వరకు ఉంటేనే గెలవడానికి అవకాశం ఉంటుంది' అని అన్నాడు పాండ్య.

ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్ మీద నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ ప్రముఖ పాత్ర పోషించాడు. తన బౌలింగ్‌లో కొన్ని పరుగులు ఎక్కువ ఇచ్చినప్పటికీ న్యూజిలాండ్ నిర్దేశించిన 252 పరుగుల ఛేదనలో పాండ్య కీలకమైన దశలో 18 పరుగులు సాధించాడు. భారత్‌కు విజయం మరింత చేరువయ్యేలా చేశాడు. అక్షర్ పటేల్ ఔటయ్యాక, కేఎల్ రాహుల్, పాండ్య కలిసి ఆరో వికెట్‌కు ఎంతో విలువైన 38 పరుగులు జోడించారు.

2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో ఓటమికి ఇప్పుడు ఈ విజయంతో బదులిచ్చినందుకు ఆనందంగా ఉందన్నాడు. అప్పటి మ్యాచ్‌లో హార్దిక్ 43 బంతుల్లో 76 పరుగులు చేశాడు. అయినా భారత్ 180 పరుగుల తేడాతో ఓడిపోయింది. 'ఈ విజయంతో నా కల సంపూర్ణంగా నెరవేరింది. కానీ 8 సంవత్సరాలు అనేది చాలా ఎక్కువ సమయం. ఇన్ని ఏళ్లలో నా జీవితంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. కానీ భారత్ సాధించిన ఈ విజయం మాత్రం నాకు ఎంతో ప్రత్యేకం' అని హార్దిక్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు.

# విమానం గగనతలంలో ఉండగా బాంబు బెదిరింపులు




**ముంబయి, (విశాఖ సమాచారమ్):-** ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దాంతో ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్తున్న విమానాన్ని పైలట్లు టేకాఫ్ అయినచోటే దింపారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. బోయింగ్ 777 విమానం ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్తోంది. నాలుగు గంటల తర్వాత అజర్‌బైజన్ ప్రాంతంలో గగనతలంలో ఉండగా బెదిరింపులు వచ్చాయి. సిబ్బంది వెంటనే అప్రమత్తమై పైలట్లకు తెలపడంతో వారు ముంబయి వైపు విమానాన్ని మళ్లించారు. అక్కడ ల్యాండ్ అయిన వెంటనే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ రంగంలోకి దిగి, తనిఖీలు చేపట్టింది. అది నకిలీ కాల్ అని తెలుస్తోంది. విమానంలో సిబ్బందితో కలిపి 322 మంది ప్రయాణికులున్నారు. తనిఖీల అనంతరం మంగళవారం తెల్లవారుజామున తిరిగి న్యూయార్క్ బయల్దేరనున్నట్లు ఎయిరిండియా వెల్లడించింది.

గత డిసెంబర్‌లో అజర్ బైజన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జె2-8243 విమానం ప్రమాదానికి గురికావడంతో 38 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బాకు నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా కజకిస్థాన్ లోని అక్టౌలో అది కూలిపోయింది. రష్యా క్షిపణి తాకడం వల్ల విమానం కూలిందంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఈ ఘటన ఆందోళన కలిగించింది.

ఇక ఇటీవల ఎయిరిండియా తరచూ వార్తల్లో నిలుస్తోంది. విమానాశ్రయంలో ఓ వృద్ధురాలికి వీల్‌ఛైర్ సదుపాయం కల్పించకపోవడంతో నడుచుకుంటూ వెళ్లిన ఆమె కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తాము బుక్ చేసుకున్నప్పటికీ.. ఎయిరిండియా సిబ్బంది ఛైర్ ఇవ్వలేదని ఆమె బంధువులు ఆరోపించారు. ఇక షికాగో నుంచి దిల్లీకి బయల్దేరిన విమానంలో టాయిలెట్లు మూసుకుపోవడంతో.. 10 గంటల ప్రయాణం అనంతరం విమానం వెనక్కి మళ్లిన సంగతి తెలిసిందే.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77970.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.